# ఎల్లో సింగం
## YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 333 | పేజీలు 17 | వేల 4/- | గురువారం 20 నవంబర్ 2025


# సేవే సత్యం.. ప్రేమే ధర్మం..

- శ్రీ సత్యసాయి శతజయంతికి ప్రధాని-సీఎం
- కరుణ.. శాంతి.. కర్మపై ఆలోచించాలి: ప్రధాని
- సత్యసాయి సేవలు మరుపురానివి: మోదీ
- బాబా ప్రేమే నిజమైన ధర్మం: సీఎం
- మానవ సేవే మాధవ సేవ
- రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని
- సత్యసాయి బోధనలు యుగాంతర ప్రేరణ
- పుట్టపర్తిలో దైవతేజస్సు ఉత్సవం
- ప్రేమ-సేవలే బాబా మార్గం
- సత్యసాయి సేవా సంస్థలకు ప్రధాని ప్రశంసలు
- బాబా 100వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్



ప్రపంచాన్ని ప్రేమతో గెలుచుకుంటే ఎలా ఉంటుందో జీవించి చూపిన మహాత్ముడుభగవాన్ శ్రీ సత్యసాయి బాబా. ఆయన శతజయంతి వేడుకలు పుట్టపర్తిలో ప్రారంభమైన క్షణం నుంచి అక్కడి వాతావరణం భక్తి, సేవ, శాంతి, కరుణతో నిండిపోయింది. ప్రేమే మతమని, సేవే ధర్మమని జీవితం మొత్తం ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన బాబా సందేశాన్ని మరోసారి స్మరించుకుంటూ దేశ నాయకులు ఒకే వేదికపై దర్శనమిచ్చారు. "మనుషుల గుండెల్లో ప్రేమ ఉన్నంతవరకూ సత్యసాయి బాబా మనమధ్యనే ఉంటారు" అని ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగంగా పేర్కొంటే, "ప్రేమ, సేవ, మానవత్వానికి బాబా ప్రతిరూపం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు. భూకంపాల మధ్య ప్రాణాలను కాపాడిన సాయిసేవాదళ్ నుంచి లక్షలాది మంది జీవితాలను మార్చిన వైద్య, విద్య సేవల వరకుశతాబ్దం దాటినా ఆయన చూపిన మార్గం కాలాతీతం, ఆయన ప్రభావం అపారమని ఈ ఉత్సవాలు మరోసారి నిరూపించాయి.

# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

### రైతు మీసం మెలేసే రోజులు రాబోతున్నాయి: సీఎం చంద్రబాబు



- ❑ నీటి భద్రత నుంచి అగ్రిటెక్ వరకు పంచసూత్రాల దిశగా ఏపీ
- ❑ మొంథా తుఫాన్ బాధిత రైతులకు త్వరలో రూ.390 కోట్లు
- ❑ సాంకేతిక సాగు.. సహజ వ్యవసాయం.. ఫుడ్ ప్రాసెసింగ్‌పై సీఎం ఫోకస్
- ❑ రెండో విడతలో 46.85 లక్షల రైతులకు రూ.3,135 కోట్లు విడుదల
- ❑ వ్యవసాయ భవిష్యత్తుకు చంద్రబాబు బ్లూప్రింట్
- ❑ 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం.. డ్రోన్, శాటిలైట్ యుగంలో సాగు
- ❑ ఏపీ వ్యవసాయానికి స్వర్ణయుగం సన్నాహం
- ❑ 13 వేల కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, 38 యూనిట్లకు ఎంఓయూలు
- ❑ రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: సీఎం
- ❑ అన్నదాతకు అండగా డబుల్ ఇంజన్ ప్రభుత్వం
- ❑ విపత్తుల్లో వెంటనే స్పందన.. రైతుకు గిట్టుబాటు ధరలు.. పథకాల వేగవంతమైన అమలు
- ❑ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

### ప్రేమ ఉన్నంతవరకు
# బాబా మనమధ్యే ఉంటారు

- బంగారూ అన్న బాబా పిలుపు ఇప్పటికీ మెదిలే మధురస్మృతి
- సత్యసాయి చూపిన బాటలో మనమంతా నడవాలి
- ప్రపంచస్థాయి సేవలు అందిస్తున్న సత్యసాయి ట్రస్ట్
- భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో మంత్రి నారా లోకేష్

# పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- ◆ ప్రతిభ ఉన్న మహిళలకు ఆకాశమే హద్దు
- ◆ మహిళల ఆర్థిక స్వావలంబనే సీఎం చంద్రబాబు లక్ష్యం
- ◆ కుప్పంలో సిద్ధమవుతున్న మహిళల ఇండస్ట్రియల్ జోన్
- ◆ శిక్షణ + స్ఫూర్తి = మహిళల విజయం
- ◆ మొదటి రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి

# నేడు బిహార్‌కు సీఎం చంద్రబాబు

### - నితీష్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి లోకేష్‌తో కలిసి హాజరు

**అమరావతి, నవంబరు 19(ఎల్లో సింగం):** బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్‌కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. సీఎం నితీశ్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నేడు చంద్రబాబు, లోకేష్ బిహార్ వెళ్లనున్నారు. బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించడం తెలిసిందే. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు.



# సేవే సత్యం.. ప్రేమే ధర్మం..

## శ్రీ సత్యసాయి శతజయంతుత్సవాల్లో ప్రధాని మోదీ-సీఎం చంద్రబాబు

- **కరుణ.. శాంతి.. కర్మపై ఆలోచించాలి: ప్రధాని**
- **సత్యసాయి సేవలు మరుపురానివి: మోదీ**
- **బాబా ప్రేమే నిజమైన ధర్మం: సీఎం**
- **మానవ సేవే మాధవ సేవ**
- **రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని**
- **సత్యసాయి బోధనలు యుగాంతర ప్రేరణ**
- **పుట్టపర్తిలో దైవతేజస్సు ఉత్సవం**
- **ప్రేమ-సేవలే బాబా మార్గం**
- **సత్యసాయి సేవా సంస్థలకు ప్రధాని ప్రశంసలు**
- **బాబా 100వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్**

**పుట్టపర్తి, నవంబర్ 19(ఎల్లో సింగం):** సేవ పరమో ధర్మః అనేది మన మూల జీవన విధానంలోనే ఉందని... లవ్ ఆల్ సర్వ్ ఆల్ అని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించారని... బోధించడమే కాకుండా తాను ఆచరించడంతో పాటు ఆయన సంస్థలూ అదే పాటించేలా శ్రీ సత్యసాయి బాబా అందరిలోనూ స్ఫూర్తి నింపారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శ్రీ సత్యసాయి బాబా 100వ జయంత్యుత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరయ్యారు. వీరితో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పయ్యావుల, సవిత, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాళా బిళ్లల్ని ప్రధాని, సీఎం ఆవిష్కరించారు. మొదట శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి చేరుకున్న ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలికారు. ఆ తర్వాత కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ..."సత్యసాయి బాబా మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణ అభివృద్ధి, ప్రజలకు వైద్యం లాంటి సేవల్ని అందిస్తున్నారు. శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటం మనకు ఓ వరం. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచ వ్యాప్తంగా కోట్ల




మందిని ప్రభావితం చేస్తోంది. బాబా జీవితమే వసుధైక కుటుంబకం అనే భావనతో ఉండేది. మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. కోట్ల మంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా శ్రీసత్యసాయి సేవా దళ్ సభ్యులు ప్రజలకు సేవలందిస్తున్నారు. భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు నాకు బాగా గుర్తున్నాయి. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారు. వైద్యం ఉచితంగా అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారు. సుకన్య సమృద్ధి యోజన కోసం వేల మంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోంది ట్రస్టు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 4 కోట్లకు పైగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ఉన్నాయి. రూ. 3.25 లక్షల కోట్లకు పైగా నిధులు ఈ ఖాతాల్లో ఉన్నాయి. వారణాసి ఎంపీగా అక్కడ 27 వేల మంది బాలికలకు సుకన్య సమృద్ధి యోజన కింద నిధులు జమ చేయించాను. సోషల్ సెక్యూరిటీ కవరేజ్ కోసం దేశంలో చాలా పథకాలను ప్రారంభించాం. వీటిపై విదేశాల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. శ్రీసత్యసాయి ట్రస్టు తరపున వంద గిర్ జాతి గోవులను పేదవారికి నా చేతుల మీదుగా అందించటం సంతోషంగా ఉంది. పేద ప్రజల జీవితాలు ఈ గోవుల ద్వారా పెను మార్పు వస్తుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా వారణాసిలో 480కి పైగా గిర్ జాతి ఆవులను పేదవారికి అందించాం. ఇప్పుడు వెయ్యికి పైగా గిర్ ఆవులు ఆ ప్రాంతంలో తయారు అయ్యాయి. రువాండాలో 200కు పైగా గిర్ ఆవులు ఉన్నాయి. గోవుల దానం లాంటి సంప్రదాయం అక్కడ కూడా ఉంది. గోసంపద ద్వారా పాల ఉత్పత్తి, పోషకాహారం, సోషల్ ఇమ్యూనిటీ లాంటివి పెరుగుతాయి. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. వోకల్ ఫర్ లోకల్ అనే మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను. స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తే ఆత్మనిర్భర్ భారత్ తయారైనట్టే. శ్రీ భగవాన్ సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలి. "అని ప్రధాన మంత్రి సూచించారు.

### బంగారూ... అంటూ భక్తులను పిలిచే శ్రీ సత్యసాయి బాబా సేవలు ఆదర్శనీయం: సీఎం

ఈ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."ఈ భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి బాబా ప్రతిరూపం. లవ్ ఆల్ సర్వ్ ఆల్ హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి మనకు చూపిన దారి. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో బాబా జీవించారు. భగవాన్ నడిచిన ఈ పుణ్యభూమిలో ఇవాళ ఆయన శతజయంతి వేడుకలు జరుపుకుంటున్నాం. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సత్యసాయి బాబా దాన్నే బోధించారు... ఆచరించారు... ఫలితం చూపించారు. ప్రేమ ఒక్కటే మతం, హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నిచోట్లా దైవం ఉన్నారని బాబా బోధించారు. నాస్తికుల్ని సైతం ఆధ్యాత్మికత వైపు నడిపించారు. వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనంతో ప్రభావితం చేశారు మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీసత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అందిస్తున్నారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా 'బంగారూ'... అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుంది. బాబాతో నాకు ఎన్నో అనుభవాలు ఉన్నాయి. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు నాతో చర్చించారు. విలువలతో కూడిన విద్యను 1వ తరగతి నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారు. 102 సత్యసాయి విద్యాలయాలు...60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయి. రాయల సీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారు. రూ.550 కోట్లు ఖర్చు పెట్టి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు నీరిచ్చారు. చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడర్నైజేషన్ స్కీంకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి స్ఫూర్తిని, ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి. రాష్ట్రప్రభుత్వం భగవాన్ శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. "అని సీఎం చంద్రబాబు వెల్లడించారు



# ప్రేమ ఉన్నంతవరకు

# బాబా మనమధ్యే ఉంటారు

- బంగారూ అన్న బాబా పిలుపు ఇప్పటికీ మెదిలే మధురస్మృతి
- సత్యసాయి చూపిన బాటలో మనమంతా నడవాలి
- ప్రపంచస్థాయి సేవలు అందిస్తున్న సత్యసాయి ట్రస్ట్
- విద్య, వైద్యం, తాగునీటిలో బాబా ఆశయాల ప్రతిష్ఠ
- దైవ ప్రేమే బాబా జీవితం.. లోకేష్ నివాళి
- ప్రేమించు.. సేవచేయి.. సత్యసాయి బోధనలు యుగాంతరమైనవి
- సేవకన్నా పవిత్రమైనది లేదు.. భగవాన్ సందేశం
- సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్.. లక్షలాది మందికి ప్రాణదాత
- నైతికత + కరుణ = యువతకు బాబా ఇచ్చిన మహా సందేశం
- వసుధైవ కుటుంబకం.. బాబా జీవితం చెప్పిన తత్వం
- సేవతో దేవుడైన సత్యసాయి.. లోకేష్ భావోద్వేగ ప్రసంగం
- భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో మంత్రి లోకేష్



**పుట్టపర్తి, నవంబర్ 19(ఎల్లో సింగం):** ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయం... ఇక్కడికి వచ్చినప్పుడల్లా "బంగారు" అని బాబా నన్ను పిలిచినట్లుగా అనిపిస్తుంది... మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ బాలీవుడ్ సినీనటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈరోజు కేవలం వేడుక కాదు, ఇది లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణం. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణం. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చారిత్రాత్మక శతాబ్ది ఉత్సవాల నిర్వాహకులకు హృదయపూర్వక అభినంద నలు. బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టం. మనం నిజం మాట్లాడితే, సత్యసాయిబాబా మనతోనే ఉంటారు. భగవాన్ చెప్పినట్లు.. సేవే కులం.. సమానత్వమే మతం.. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు పవిత్రమైనవి. సత్యసాయి చూపించిన మార్గం 'అందరినీ ప్రేమించు – అందరికి సేవ చేయి'... 'ఎప్పటికీ సహాయం చేయి – ఎవరినీ బాధించకు'.. ఆయన చూపిన బాటలో మనమంతా నడవాలి. "నా జీవితం నా సందేశం" అని ఆయన జీవితాన్ని మనకు పాఠంగా నేర్పారు.



ఒక మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యం... నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవకు ప్రతిరూపంగా విరాజిల్లుతోంది. బాబాగారి జీవితం.. ఖండాలు, సంస్కృతులు, విశ్వాసాలు, వయసుతో సంబంధం లేకుండా లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోంది. బాబా బోధనలు ప్రపంచ ప్రేమ, సమత, స్వార్థరహిత సేవను నిర్వచిస్తూ ప్రతి మనిషికి సందేశం అందిస్తుంది. భగవాన్ చూపిన పవిత్ర మార్గాన్ని అనుసరిస్తూ, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు సమాజానికి విశేషమైన సేవలను అందిస్తున్నాయి. బాబా చూపిన కరుణను మార్గదర్శకంగా తీసుకొని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ లక్షలాదిమందికి పునర్జన్మ నిస్తున్నారు. సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా యువ హృదయాల జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి. విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలను పెంపొందించే అభ్యాస సంస్థలుగా సేవలందిస్తున్నాయి. సురక్షిత తాగునీటి ప్రాజెక్టులను, పట్టణాలు, గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానించి ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తూ వాస్తవ ప్రగతిని సాధిస్తున్నాయి. నేటి యువత సాంకేతికత + కరుణ, ఆవిష్కరణ + సానుభూతి కలయికతో కూడిన లక్షణాలు కలిగి ఉండాలి. మీరు నేర్చుకునే విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యం, గ్రామీణాభివృద్ధిలో వాస్తవ సవాళ్లను పరిష్కరించేలా ఉండాలి. ప్రభుత్వ పాలనలో వివిధ విభాగాలు, వ్యాపారం, సైన్స్, స్టార్టప్ లకు నేడు నైతిక మేధస్సు అవసరం.

### భగవాన్ శ్రీ సత్య సాయి బాబా యువతకు ఇచ్చిన సందేశం ఇదే.

పేదలకు ప్రేమతో సహాయం అందించాలి అని బాబా చెప్పిన మాటలు నాకు స్ఫూర్తి. భగవాన్ చెప్పినట్లుగా – పిల్లలకు చిన్నప్పటి నుండే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో దేవుడుని చూశారు భగవాన్. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడు అయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి. కుల, మత, ప్రాంతీయ విభజనలు వద్దు. పేదలకు సాయం చేయాలి. సత్యం మాట్లాడండి. ఇది భగవాన్ కి మనం శతజయంతి సందర్భంగా ఇచ్చే ఘన నివాళి. కేంద్ర ప్రభుత్వం భగవాన్ సత్యసాయి పేరుతో ప్రత్యేకంగా రూ.100 నాణేలు, పోస్టల్ స్టాంపులు విడుదల చేస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి... ఏపీ ప్రజలు, సత్యసాయి భక్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు.

### పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఉదయం ప్రశాంతి నిలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్.. సాయికుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ నటి ఐశ్వర్యరాయ్ తో పాటు తో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.





# అన్నదాత అభివృద్ధికి పంచసూత్రాలు

## రైతు మీసం మెలేసే రోజులు రాబోతున్నాయి: సీఎం చంద్రబాబు

- నీటి భద్రత నుంచి అగ్రిటెక్ వరకు పంచసూత్రాల దిశగా ఏపీ
- మొంథా తుఫాన్ బాధిత రైతులకు త్వరలో రూ.390 కోట్లు
- సాంకేతిక సాగు.. సహజ వ్యవసాయం.. ఫుడ్ ప్రాసెసింగ్‌పై సీఎం ఫోకస్
- రెండో విడతలో 46.85 లక్షల రైతులకు రూ.3,135 కోట్లు విడుదల
- వ్యవసాయ భవిష్యత్తుకు చంద్రబాబు బ్లూప్రింట్
- 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం.. డ్రోన్, శాటిలైట్ యుగంలో సాగు
- ఏపీ వ్యవసాయానికి స్వర్ణయుగం సన్నాహం
- 13 వేల కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, 38 యూనిట్లకు ఎంఓయూలు
- రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: సీఎం
- అన్నదాతకు అండగా డబుల్ ఇంజన్ ప్రభుత్వం
- విపత్తుల్లో వెంటనే స్పందన.. రైతుకు గిట్టుబాటు ధరలు.. పథకాల వేగవంతమైన అమలు
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు








**కమలాపురం/కడప జిల్లా, నవంబర్ 19(ఎల్లో సింగం):**

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు... అన్నదాతకు అండగా నిలిచేందుకు.. పంచసూత్ర ప్రణాళికతో వెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలుగు ఐటీ నిపుణులకు ఎంత మంచి పేరు ఉందో... ఏపీ రైతులు కూడా ప్రపంచ వ్యాప్తంగా అదే స్థాయిలో గుర్తింపు రావాలని సీఎం చంద్రబాబు చెప్పారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. రెండో విడత చెల్లింపుల్లో భాగంగా రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేశారు. రచ్చబండలో పాల్గొని రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు విధానాలు అవలంభించాలి. సాగులో టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడితే పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. మనది రైతు ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకంలో భాగంగా తొలి విడతలో రూ.3,175 వేల కోట్ల సొమ్మును ఈ ఏడాది ఆగస్టులో జమ చేశాం. రెండు విడతలు కలిపి మొత్తం రూ.6,310 కోట్లు అన్నదాతకు అందించాం. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం నిధులు జమ చేయడం రైతు సంక్షేమంపై ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం"అని సీఎం చంద్రబాబు అన్నారు.

### పంచ సూత్రాల అమలుతో రైతే రాజు

“నీరు సమృద్ధిగా ఉన్నచోటే అభివృద్ధి జరిగింది. రాయలసీమ వాసుల కష్టాలు నేను కళ్లారా చూశాను. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేసి ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే నా సంకల్పం. భూగర్భ జలాలు పెంచాలి. ఒకప్పుడు సీమలో 100 అడుగుల కింద నీరు ఉండేది. ఇప్పుడు 7.3 మీటర్లకే నీరు వస్తోందంటే మన దూరదృష్టి వల్లే సాధ్యమైంది. ఆనాడు నా నియోజకవర్గం కుప్పంలో ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చి మైక్రో ఇరిగేషన్ కు వెళ్లాం. భూగర్భ జలాలు పెరిగితే పర్యావరణం కూడా బాగుంటుంది. రాష్ట్రంలో నీటిభద్రత కల్పించేందుకు నిరంతరం పని చేస్తున్నాం. పట్టిసీమ పూర్తిచేసి కృష్ణా డెల్టాకు నీరందించాం. సముద్రంలోకి వృథాగా పోయే వరద నీటిని రాయలసీమ వైపు మళ్లించి రిజర్వాయర్లు నింపాం. హంద్రినీవా ద్వారా సీమకు నీరిచ్చాం. రాష్ట్రంలో 95 శాతం జలాశయాలు నిండాయి. చెప్పిన విధంగా నదుల అనుసంధానం చేసి చూపిస్తాం. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉండబట్టే రైతులకు మేలు జరుగుతోంది."అని సీఎం అన్నారు.

### ప్రకృతి సేద్యం చేయాలి... డిమాండ్ ఉన్న పంటలు పండించాలి

“ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయి. ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ఇందుకు అనుగుణంగా మన సాగు పద్ధతులు మారాలి. ప్రకృతి సేద్యం వైపు రైతులు మళ్లాలి. డిమాండ్ ఉన్న పంటలను పండించాలి. రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతోంది. ఇంకో 6 లక్షల ఎకరాలను ప్రకృతి సేద్యం పరిధిలోకి తీసుకువస్తున్నాం. మొత్తంగా 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఒకప్పుడు దేశానికే అన్నం పెట్టిన పంజాబ్ లో ఎరువుల వాడకం విపరీతంగా పెరగడంతో ప్రజలు క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం రసాయనిక రహిత పంటలకే విదేశాల్లో కూడా డిమాండ్ ఉంది. టెస్టింగ్, ట్రేసబులిటీ వంటి అంశాలనేవి ఇప్పుడు దేశ, విదేశాల్లో కీలకంగా మారాయి. అందుకే రైతులు క్రిమిసంహారక మందులు, ఎరువుల వాడకం తగ్గించాలి."అని చంద్రబాబు పేర్కొన్నారు.

### సాగులో సాంకేతికత పెరగాలి

“వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగాన్నే అగ్రిటెక్ అంటారు. సాగులో సరికొత్త విధానాలను ఎప్పటికప్పుడు రైతులకు పరిచయం చేస్తాం. ఏ పంటకు డిమాండ్ ఉందో ముందే వివరిస్తాం. అన్నదాతలు వ్యవసాయంలో పాత విధానాల్ని వదిలి కొత్త మార్గాల్ని అన్వేషించాలి. టెక్నాలజీ వినియోగంతో సాగు వ్యయం తగ్గుతుంది. ప్రధాని మోదీ చెప్పినట్టు ప్రకృతి సేద్యంలో ముందుండే రాష్ట్రానిదే భవిష్యత్. నేనూ రైతు బిడ్డనే. వ్యవసాయంలో రాత్రికి రాత్రి మార్పు తెచ్చేస్తామని నేను చెప్పడం లేదు. కానీ సాగు తీరు మారాలనే ఉద్దేశంతో పని చేస్తున్నాం. భూసార పరీక్షలు.. గాలుల గమనాలు... పంటలకున్న డిమాండ్... వాతావరణంలో వస్తున్న మార్పులను, క్రిమీ సంహరక వాడకం, సాగులో డ్రోన్లు, శాటిలైట్ల వినియోగం ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చూస్తున్నాం. రాయలసీమలో డ్రోన్, స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ సిటీ ద్వారా శాటిలైట్లను అద్దెకు తీసుకుంటాం. వీటి ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తాం. రైతుల ఆదాయాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా చూస్తున్నాం. అందుకే రైతుల అభివృద్ధికి పంచసూత్రాలు తీసుకొచ్చాం. అలాగే గత ఐదేళ్లలో భూసార పరీక్షలు నిలిపేశారు. మళ్లీ వాటిని మొదలు పెట్టాం.

నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ–ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

### రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

"రైతులకు మరింత ఆదాయం చేకూరేలా రూ.13 వేల కోట్ల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సీఐఐ సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకున్నాం. అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈల ఏర్పాటుతో ఫుడ్ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహం ఇస్తున్నాం. మన రాష్ట్రంలో పండని పంట లేదు. అగ్రికల్చర్, ఆక్వాకల్చర్, హార్టికల్చర్, సెరీకల్చర్‌లో మనకు తిరుగులేదు. పశుపోషణ, పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో మనం ముందున్నాం. రాయలసీమ హార్టికల్చర్ హబ్ గా, కోస్తా ఆక్వా హబ్ గా తయారవుతోంది. అరకులో కాఫీని ప్రోత్సహిస్తున్నాం. మనం తీసుకున్న చర్యలతో కోకో ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రంగా ఏపీగా నిలిచింది. కోనసీమలో కొబ్బరి సాగు జరుగుతోంది. మనం పండించే ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి డిమాండ్ వస్తోంది."అని సీఎం తెలిపారు.

### సర్కారీ సాయంతో వ్యవసాయాభివృద్ధి

"ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు తక్షణం స్పందిస్తున్నాం. మార్కెట్ ఇంటర్వేన్షన్ ద్వారా రైతులను ఆదుకుంటాం. పంటలకు మద్దతు ధర లేకున్నా... విపత్తులు సంభవించినా... వెంటనే స్పందిస్తున్నాం. ఆ మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం వచ్చాక విపత్తులకు నష్టపరిహం నిమిత్తం రూ. 310 కోట్లు చెల్లింపులు జరిపాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నుంచి రూ.15,955 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నా మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులకు రూ.390 కోట్ల పరిహారాన్ని త్వరలో చెల్లిస్తేం"అని సీఎం తెలిపారు.

### సంక్షేమం అందిస్తాం... అభివృద్ధి చేస్తాం

“2024 సార్వత్రిక ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే తల్లికి వందనం, స్త్రీ శక్తి–ఉచిత బస్సు, దీపం –2, ఎన్టీఆర్ భరోసా పించన్లు, మెగా డీఎస్సీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశాం. విధ్వంస, ఆటవిక పాలన ఎలా ఉంటుందో గత పాలనలో చూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. విశాఖ భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూలు చేసుకున్నాం. వీటి ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాలు వస్తాయి. రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తయారుచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా అడుగులు వేస్తున్నాం."అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- ప్రతిభ ఉన్న మహిళలకు ఆకాశమే హద్దు
- ఎలీప్.. మహిళల కలలకు కొత్త రెక్కలు
- మహిళల ఆర్థిక స్వావలంబనే సీఎం చంద్రబాబు లక్ష్యం
- పారిశ్రామిక రంగంలో మహిళల కొత్త ప్రయాణం
- కుప్పంలో సిద్ధమవుతున్న మహిళల ఇండస్ట్రియల్ జోన్
- శిక్షణ + స్ఫూర్తి = మహిళల విజయం
- ఇంటి నుంచి ఇండస్ట్రీ దాకా.. మహిళల దారి ఇప్పుడు సాఫీ
- కష్టాలను జయించే శక్తి మహిళల్లోనే ఉంది
- ఆప్షన్స్ కాదు.. అవకాశాలు సృష్టించే దిశగా మహిళలు
- స్టార్టప్ ప్రపంచంలో మహిళల అడుగులు మరింత బలంగా
- మొదటి రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి






**కుప్పం, నవంబర్ 19(ఎల్లో సింగం):** మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, మహిళలకు అవకాశాలు ఇవ్వాలే కానీ అద్భుతాలు సృష్టిస్తారని నారా భువనేశ్వరి అన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికంగా బలోపేతం అవడం కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా స్థాపించారని, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా తొలి రోజు మహిళా పారిశ్రామిక వేత్తలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు.

## ఎలీప్ కృషి అభినందనీయం

మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడంలో ఎలీప్ కృషి ఎంతో ఉంది. రమాదేవి ఆమె టీం సభ్యులందరూ ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చంద్రబాబు చేతుల మీదుగా ఎలీప్ ప్రారంభమైంది. ఎలీప్ నా కళ్ల ముందు పుట్టి ఎదిగింది. మహిళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పంలో ఎలీప్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారై మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారు. మహిళా శక్తి అనేది చాలా గొప్పది. కుప్పం నియోజకవర్గంలో ALEAP సంస్థ బ్రహ్మాండంగా నడుస్తోంది. ఎంతోమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు.

## డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు

సీఎం చంద్రబాబు మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకొచ్చారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలనేదే ఆయన ఆశయం. మహిళా గ్రీన్ పార్క్ మరియు మహిళా శక్తి భవన్ అనే రెండు ఉమెన్ ముఖ్యమైనవి కుప్పానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు ఎదగాలి.



రమాదేవి చెప్పినట్లుగా 14 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు మహిళలకు ఉపయోగపడతాయి. ఈ ప్రాసెసింగ్లో ఈ ట్రైనింగ్ ప్రాజెక్టు అనేదాన్ని రమాదేవిగారు ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో మీరు శిక్షణ పొందిన తరువాత మీకు దేనిపై ఆసక్తి ఉందో తెలిపితే వారు మీకు అందులో శిక్షణ ఇస్తారు. దీనిపై ఏకాగ్రత కనబరచాలి. అన్నీ చంద్రబాబు, ఇతరులో చూసుకుంటారని మీరు అనుకోకూడదు. మీకు కూడా ఆసక్తి ఉండాలి. నాకు ఇది అవసరం, నేను ఈ పని చేయగలను అని మీరు అనుకోవాలి. ఏదో శిక్షణ తీసుకుంటున్నామంటే తీసుకుంటున్నామనే భావన మీలో కలగకూడదు. పెద్ద ప్రాజెక్టుగా తయారౌతుంది. మహిళల్లో ఆసక్తి పెరగాలి. మీలో స్ఫూర్తి రావాలి. స్ఫూర్తి వస్తేనే మహిళలు ముందుకు వెళ్లగలరు. ట్రైనింగ్ ఇచ్చినా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది. స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా మన గోల్స్ ను చేరుకోవడానికి జీఎస్ అనసూయ డెయిరీ ప్రాడెక్ట్స్ వంటివి అనేకం వచ్చాయి. ఇంకా రావాలి. ఎటువంటి పరిస్థితుల్లో మీరు డ్రాప్ అవుట్ అవ్వకూడదు. కష్టాలను ఫేస్ చేయాలి. ఫ్యామిలీలో, బిజినెస్ లో అనేక సమస్యలు ఎదురౌతుంటాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి. గృహిణిగా ఉండిపోవాలనే భావన వీడాలి. ఆ కాలం వేరు, ప్రస్తుత పరిస్థితులు వేరు. నేటి యుగంలో మహిళలు కూడా బాగా చదువుకొని ఉద్యోగాలు చేస్తూ వారి కాళ్ల మీద వారు బతుకుతున్నారు. ధైర్యంగా పని మొదలుపెట్టాలిగానీ విజయం తప్పక వరిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. అనంతరం మల్లప్పకొండపై కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

















# యువతే దేశ భవిష్యత్!



- ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ దూరదృష్టి
- భాషా, సంస్కృతి ఐక్యతకు ప్రతీక ఈ ద్రావిడ విశ్వవిద్యాలయం
- పరిస్థితులు కఠినంగా ఉన్నా.. రాష్ట్రాన్ని చంద్రబాబు నిలబెడుతున్నారు
- రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు ప్రయాణం
- నిబద్ధత, పనితీరు, పట్టుదల.. నాయకత్వానికి కొత్త నిర్వచనం సీఎం
- సీఐఐ సదస్సు సూపర్ సక్సెస్ అవ్వడంతో మూడు రోజుల్లోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు
- సమాజాభివృద్ధి కోసం యువత ముందుకు రావాలి
- ద్రావిడ భాషల ప్రతిష్టను నిలబెట్టిన ఎన్టీఆర్
- మానవత్వమే మన నిజమైన శక్తి
- కష్టం, గౌరవం, సేవ.. జీవితాన్ని అందంగా మార్చే మూడు మూలాలు
- ద్రావిడ వర్శిటీ విద్యార్థులతో నారా భువనేశ్వరి సమావేశం

**కుప్పం, నవంబర్ 19(ఎల్లో సింగం):** యువత సమాజం హితం కోసం సోషల్ మీడియాను వినియోగించుకోవాలని, దేశ రక్షణ కోసం యువత ముందుకు రావాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. మొదటి రోజు కుప్పం పర్యటనలో భాగంగా ద్రావిడ యూనివర్సిటీలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన కళాశాల రోజులను గుర్తుచేసుకున్నారు.

### దేశ రక్షణకై ముందుకు కదలండి

"మిమ్మల్ని చూస్తుంటే మా కాలేజీ రోజులు గుర్తుకు వస్తున్నాయి. ఆ రోజులు మళ్లీ రావు. చదువుకునేవాళ్లం, అప్పుడప్పుడు బంక్ కొట్టేవాళ్లం, సినిమాలు చూడడానికి వెళ్లేవాళ్లం.. నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని మధుర క్షణాలు అవి. భారతదేశపు భవిష్యత్ నాయకులు మీరందరు. మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లేది మీరు. మనం ఏ పార్టీకి చెందినవాళ్లమనేది, ఏ కులం, మతం, రంగు, భాషకు చెందినవాళ్లమనేది ముఖ్యం కాదు. ఈ దేశాన్ని కాపాడి, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. నేడు దేశంలో నెలకొంటున్న పరిస్థితులను మనం చూస్తూనే ఉన్నాం. ఇది మన పని కాదు, పోలీసులు చూసుకుంటారు, ఇంటెలిజెన్స్ వర్గాలు ఉన్నాయి కదా! అని మీరు అనకోకూడదు. ఒక పౌరుడిగా దేశం కోసం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం మనం ఏం చేయాలి అనేది యువత ఆలోచించాలి. మా కుటుంబం కూడా ఎన్నో త్యాగాలు చేస్తోంది. మాకు మన రాష్ట్రం అభివృద్ధి, ప్రజలు శ్రేయస్సే ముఖ్యం. యువత.. ముఖ్యంగా విద్యార్థులైన మీరు, ఈ క్షణం నుంచే దేశానికి మేలు చేసే దారిలో మీరు నడవాలి. చెడు దారిలో వెళ్లడం కాదు, ఇతరులకు మంచి చేయాలని తపనపడండి" అని పేర్కొన్నారు.



### ద్రావిడ భాష ప్రతిష్టతను పెంచిన వ్యక్తి ఎన్టీఆర్

"ఈరోజు నేను రాజకీయవేత్తగా రాలేదు. నా సమాజం, నా రాష్ట్రం, నా దేశం అభివృద్ధి గురించి ఆలోచించే ఒక బాధ్యతగల కార్పొరేట్ పౌరురాలిగా వచ్చాను. ఒక విధేయ భార్యగా, బాధ్యతగల తల్లిగా కూడా నా పాత్ర ఉంది. కానీ ఈరోజు మీ ముందుకు నేను ముఖ్యంగా 'ఒక తల్లి'గా వచ్చాను." ఈ మహా సంస్థ స్థాపన ఎన్టీఆర్ దూరదృష్టి. ఆయన తెలుగు, ద్రావిడ భాషలకు ప్రతిష్టత తీసుకొచ్చిన వ్యక్తి. తమిళనాడు, కేరళ, కర్ణాటక ఈ రాష్ట్రాలు కూడా కలిసి ఆయన కలను సాకారం చేశాయి. ద్రావిడుల మధ్య ఉన్న భాషా సాంస్కృతిక ఐక్యతకు ఇది ప్రతీక. జాతి, మతం, రంగు, భాష.. ఇలాంటి భేదాలు మనల్ని విడదీయకూడదు. మనమందరం భారతీయులమే, దీన్ని ఎప్పటికీ మర్చి పోవద్దు. తెలుగు భాషపై, ద్రావిడ సంస్కృతిపై ఎన్టీఆర్‌కి ఎంత ప్రేమ ఉందో అందరికీ తెలిసిందే. కుప్పం మా ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గం. నలభై ఏళ్లకు పైగా ఎన్టీఆర్, చంద్రబాబు తెలుగు ప్రజల ఆశలు, అంచ నాలు, అభివృద్ధి ఈ మూడు అందించడానికి కృషి చేశారు. వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీ భుజాల మీద కూడా ఉంది. ఈ ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రావిడ భాషలు,భాష విజ్ఞానం,చరిత్ర,సాహిత్యం, తత్వ శాస్త్రం, గిరిజన అధ్యయనాలు, సమాజ శాస్త్రం, మానవ శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ వంటి అనేక రంగాల్లో విద్యను అందిస్తూ ఒక జ్ఞాన స్తంభంలా నిలుస్తోంది. రెగ్యులర్ క్లాసులకు రావడానికి సాధ్యం కాని వారికి డిస్టెంట్ విద్యా అవకాశాలు కూడా ఇస్తోంది" అని తెలిపారు.

### కష్ట సమయాల్లో మెరిచ్చిన ధైర్యం వెలకట్టలేనిది

"నాడు రాష్ట్రాభివృద్ధికై ఎన్టీఆర్ వెలిగించిన ఆ దీపాన్ని ఈరోజు ఇక్కడి వరకు తీసుకువచ్చింది చంద్రబాబు నాయుడు. పరిస్థితులు ఎంత విపరీతంగా ఉన్నా ఆయన మనోధైర్యం ఎప్పుడూ తగ్గలేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన పడిన శ్రమ, అది ఆయన దేశభక్తి, నిబద్ధత, కష్టపడి పనిచేసే నైజం, విలువలు అన్ని రాష్ట్ర పునర్నిర్మాణానికి నాంది పలికాయి. అధికారంలో ఉన్నా, లేకపోయినా ఆయన ఎన్నడూ మనోధైర్యాన్ని కోల్పోలేదు. విమర్శలు వచ్చినా, విపత్తులు ఎదురైనా ఆయన సహనంతో ముందుకు సాగారు. విజయం మాత్రమే నాయకుడిని కొలిచే ప్రమాణం కాదు, కష్ట కాలంలో చూపిన వ్యక్తిత్వమే అసలైన కొలమానం అని తెలుగు ప్రజలు నిరూపించారు. మా జీవితంలో ఎన్నడూ మర్చిపోలేని ఘటన ఒకటి జరిగింది. రాజమండ్రి జైలులో చంద్రబాబుని నిర్బంధించినప్పుడు, యావత్ దేశ ప్రజలు వచ్చి నిలబడ్డారు. ఆ ప్రేమ, ఆదరణ మా కుటుంబానికి అపారమైన ధైర్యం ఇచ్చింది. నాయకుడిగా ఆయన చేసిన కష్టం ప్రజలు మరిచిపోలేదు. ఆ రోజున ప్రజలు చూపిన ప్రేమ జీవితాంతం మాకు మరపురాని ఋణం"అని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు మాత్రమే కాదు, ఈ దేశ ప్రజలందరికీ మా కుటుంబం తరపున పాదాభివందనాలు తెలియజేశారు.

### సోషల్ మీడియాను మంచికి వినియోగించండి

"టెక్నాలజీ మనల్ని కలిపేందుకు వచ్చిందనుకున్నాం. కానీ అది మనల్ని నిశ్శబ్దంగా దూరం చేస్తోంది. 4 నుండి 6 ఇంచ్‌ల స్క్రీన్‌లలో మనిషి జీవించడం మొదలైంది. తల్లిదండ్రులతో మాట్లాడటం తగ్గింది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో హృదయానికి హృదయం కలిసే సంభాషణలు ఏమైపోయాయి. నేను సోషల్ మీడియా చెడు అని అనడం లేదు. ప్రపంచంలో ఏమి జరుగుతోందో తెలుసుకోవడం మంచిదే. కానీ మనం దానిలో మునిగిపోతూ, మన పక్కనే ఉన్న వారితో మాట్లాడటమే మర్చిపోతున్నాం. ఒకే ఇంట్లో నివసించే కుటుంబం సభ్యులు కూడా, ముఖం చూసి మాట్లాడకుండా మెసేజులు పంపుకుంటున్నారు. ఇదే పరిస్థితి. మన మధ్య ఉన్న అనుబంధాన్ని డిస్టర్బ్ చేస్తున్నది టెక్నాలజీ. నేను మీ అందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను, టెక్నాలజీని దుర్వినియోగం చేయొద్దు. మంచి వాటికి వినియోగించండి, సమాజ అభివృద్ధికి ఉపయోగించండి. మనిషిని దగ్గర చేసేది సందేశాలు కాదు.. మనసుతో మాట్లాడే మాటే. ఈ రోజుల్లో ఒంటరితనం ఒక మహమ్మారి లాంటిదైపోయింది. ఒకరినొకరు చూడకుండా, వినకుండా, తోడుగా ఉండకుండా మనుషులు రోజులు గడిపేస్తున్నారు. మనమందరం ఎదుర్కొంటున్న, ఇంకా ఎదుర్కోబోతున్న సవాళ్లు ఎంతో పెద్దవి. ప్రపంచం మన కాళ్ల కింద నిశ్శబ్దంగా మారిపోతుంది. ఎప్పుడూ విడదీయలేని అనుకునే బంధాలను కూడా టెక్నాలజీ వినియోగం దెబ్బతీస్తున్నాయి. మన సమాజ బట్టలోని నూలు దారాలు క్రమంగా సడలిపోతున్నాయి. మన జీవితంలో అనిశ్చితి పెరిగింది. అశాంతి, హింస భయాలు ఇవి దేశానికి ఒకప్పుడు నిలువుదోరగా ఉన్న స్థిరత్వాన్ని కదిలించాయి. అందుకే నేను మనందరికీ, ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న యువతకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఇటువంటి సమయంలో దేశ, సమాజ క్షేమం కోసం మీరు ముందుకు రావాలి. భయం, విభజన ఇవి మన మనసులను అస్థిరం చేస్తున్నాయి. కలపాల్సినవారి బదులు విడదీయడానికి ప్రయత్నించే శక్తులు మన మధ్య పెరుగుతున్నాయి. ఈరోజు మన దేశం ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ప్రజలు, సమాజంలో విశ్వాసాన్ని మళ్లీ నిర్మించాలి. ఒత్తిడిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాలి. విభజన చెందిన సమాజాన్ని మరోసారి ఒకటిగా నిలబెట్టాలి. ఈ మార్గం కష్టం అనిపించినా, మన జాతీయ స్వభావం మనకు చూపిన విలువలను గుర్తు చేసుకుంటే దారి స్పష్టమవుతుంది. దేశభక్తి, నిజాయితీ, కష్టపడి పనిచేయడం. ఇవి దూరంలో ఉన్న ఆదర్శాలు కావు. సమాజం పునర్నిర్మాణానికి అవే బలమైన పునాది" అని వ్యాఖ్యానించారు.

### తోటివారికి సాయపడే తత్వం ఉండాలి

మనందరిలో సాయం చేసే గుణం, గౌరవం, మానవత్వం వంటి మంచి గుణాలు ఉన్నాయి. మనం సౌకర్యం కోసం కాకుండా నిజాయితీ కోసం నిలబడితే, మనకేం సంబంధం లేదు అని పక్కకు తప్పుకోకుండా మనుషులుగా స్పందిస్తే, మనకే లాభం వచ్చే పనులు కాకుండా మన చుట్టూ ఉన్నవారికి ఉపయోగపడే పనులు చేస్తే, అప్పుడు ప్రపంచానికి మనం ఎలాంటి మనుషులమో తెలుస్తుంది. మన సమాజంలో చాలా మంది చిన్న చిన్న సేవలు చేస్తున్నారు. అది ఏదైనా సరే పెద్ద పని కావాల్సిన అవసరం లేదు. బాధలో ఉన్నవారికి అండగా నిలబడటం, అవసరమైనప్పుడు ముందుకు రావడం ఇవన్నీ హృదయంతో చేస్తున్నారు. ఎలాంటి ప్రతిఫలం వస్తుందో అన్న ఆశ లేకుండా చేస్తున్నారు. మనసుతో చేసిన మంచి పని ఎప్పటికైనా ఒకరోజు మనకి తిరిగొస్తుంది. అది ఒక కరుణగా రావచ్చు, దీవెనగా రావచ్చు, అవకాశం రూపంలో రావచ్చు. ఇదే మనల్ని ముందుకు నడిపిస్తుంటుంది. అందుకే మనకు పాడైపోయిన దాన్ని మళ్లీ సరిచేసే శక్తి ఉంది. మనలో కలిగిన విభజనను మళ్లీ ఐక్యతగా మార్చే శక్తి మనలోనే ఉంది. మన విలువలకు తగ్గ భవిష్యత్తును మనమే నిర్మించగలం అనే ఆశ నాకు ఉంది. ముందున్న మార్గం సులభం కాదు. కానీ మన బలం, మన ఏకత్వం, మన నిబద్ధత, మన విలువలకు కట్టుబాటు, రేపు మంచి జరుగుతుందన్న నమ్మకం. ఇవి ఏ కష్టాన్నైనా జయించగలవు. ఇవి మనలో ఉన్నంతవరకు మనం భవిష్యత్తును ఎవరూ ఆపలేరు. పని చేయడం, కష్టపడడం ఇవి మాత్రమే మన మంత్రం. దానికి ఎలాంటి షార్ట్‌కట్ లేదు" అని అన్నారు.

### నమ్మకం, పట్టుదలతో పని చేయండి

"మనందరికీ ఒక విజన్ ఉంటుంది. దాన్ని చేరుకోవాలంటే ఆలోచన, పట్టుదల, సహనం తప్పనిసరి. జీవితం ఎప్పుడూ సూటిగా ఉండదు. ప్రతి ఒక్కరు ఏదో ఒక అడ్డంకి తప్పనిసరిగా ఎదుర్కోవాలి. కానీ మనం పడిన కష్టాలే మనల్ని మరింత బలంగా మార్చుతాయి. మన కోసం ఒకరు నిజంగా నిలబడ్డా చాలు, ఆ ఒక్క నమ్మకమే మనల్ని ముందుకు నడిపిస్తుంది. మనసులో మంచి సంకల్పం ఉంటే, కాలం కూడా మనకు కలిసివస్తుంది" అని పేర్కొన్నారు.

### రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం

ప్రజల కోసం అలుపెరగకుండా చంద్రబాబు పనిచేస్తూ జీవితం గడిపారు. "ఇన్ని వాగ్దానాలు చేశారు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతాయి?"అని నేను ఆయన్ని ఎన్నోసార్లు అడిగాను. అప్పుడు చెప్పిన సమాధానం ఒక్కటే.."నేను రాష్ట్రం కోసం పనిచేస్తాను. డబ్బు తెస్తాను. నా ప్రజలను చూసుకుంటాను" అని ఆయన అన్నప్పుడు ఆయన నాకు భర్తగానే కాకుండా, ఒక బాధ్యతగల భారతీయుడిగానూ కనిపిస్తారు. ఆయనకు దేశంలోనే ఉన్నత పదవులను ఆఫర్ చేశారు. కానీ ఆయన దృష్టి మాత్రం ఎప్పటికీ ఒకటే. అదే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి. మన రాష్ట్రం గత ఐదేళ్ళ అనుభవించిన ఇబ్బందులు అందరికీ తెలుసు. ఆ కాలం ఇప్పుడు ముగిసింది. ఇప్పుడు మంచి కాలం మొదలైంది. ప్రజల ప్రభుత్వం తిరిగి వచ్చిందని చెప్పుకోవచ్చు. ఎందుకంటే పెట్టుబడిదారులకు నాయకత్వంపై నమ్మకం తిరిగి వచ్చింది. అందుకే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడుల వరద వస్తుంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 16 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయి. గూగుల్ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో భారీ ఏఐ సిటీని నిర్మిస్తోంది. మిట్టల్ గ్రూప్ రూ.1.40 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ పెడుతోంది. బీపీసీఎల్ నెల్లూరులో రూ.94 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. కుప్పంలో ఏకకాలంలో ఏడు పరిశ్రమలు, రూ.2,203 కోట్లు, 22,330 ఉద్యోగాలు వచ్చాయి. భోగాపురం విమానాశ్రయం 2026లో, పోలవరం 2027లో పూర్తవనున్నాయి. అమరావతి 2029లో సిద్ధమవుతుంది. లోకేష్‌ని కూడా ప్రత్యేకంగా అభినందించాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం ఆయన బాధ్యత. ఆయన కూడా రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు" అని అన్నారు.

### పోరాటాలను ఎదుర్కోని నిలబడాలి

"పదవులు వస్తాయి.. పోతాయి. డబ్బు వస్తుంది.. పోతుంది. కానీ మనం పడిన కష్టం, పొందిన గౌరవమే మనల్ని నిలబెడతాయి. పట్టుదలతో ఎదగండి. కష్టాల్లోనే మన సంకల్పం పెరుగుతుంది. వ్యతిరేక పరిస్థితుల్లోనే మన గౌరవం వెలుగుతుంది. ప్రతి మనిషి జీవితంలో కనిపించే పోరాటాలు ఉంటాయి, కనిపించని పోరాటాలు ఉంటాయి. అవి మనల్ని తీర్చిదిద్దే గురువులు. పర్వతంలాంటి నమ్మకం, సముద్రంలాంటి ప్రేమ, సూర్యుడిలాంటి సేవ, ఈ మూడు ఉంటే మన జీవితం ముందుకు సాగుతుంది. జీవితాన్ని సింపుల్‌గా ఉంచండి. మంచితనంతో ఉంచండి. ఇతరులకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండండి. గౌరవంతో జీవించండి" అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశంలో నంబర్-1 ఏపీ

- రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ రెండో విడతగా రాష్ట్రవ్యాప్తంగా రూ.3,135 కోట్లు జమ
- వైసీపీ మూడు విడతల్లో రూ.13,500 -కూటమి రెండు విడతల్లోనే రూ.14,000
- సర్వేపల్లిలో 28 వేల రైతులకు రూ.19.57 కోట్లు లభింపు
- పింఛన్ విధానంలో దేశంలో అగ్రస్థానంలో ఏపీ %-% నెలకు రూ.4,000
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

సర్వేపల్లి(ఎల్లో సింగం):

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్న ఏపీ మరోసారి రికార్డు సృష్టించిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. రైతుల శ్రేయస్సును ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం చేపట్టిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల రెండో విడత కింద రాష్ట్రవ్యాప్తంగా బుధవారం మొత్తం రూ.3,135 కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తోటపల్లిగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు కేంద్రం రూ.2,000, రాష్ట్రం రూ.5,000 చొప్పున మొత్తం రూ.7,000 అందజేస్తున్నట్లు తెలిపారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 28 వేల మంది రైతులు రూ.19.57 కోట్లు పొందుతున్నారని, ఏటా మొత్తం రూ.58.71 కోట్లు లభిస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో మూడు విడతల్లో రూ.13,500 మాత్రమే ఇచ్చి ఉంటే, కూటమి ప్రభుత్వం రెండు విడతల్లోనే రూ.14,000 విడుదల చేసిందని, త్వరలో మూడో విడతగా మరో రూ.6,000 ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంతో పోలిస్తే సర్వేపల్లిలో అదనంగా రూ.234 కోట్లు రైతులకు చేరనున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగేళ్లలో రూ.12,088 కోట్లు అదనంగా ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఇంత మంచి జరుగుతుంటే వైసీపీ నేతలు కడుపుమంటతో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వ్యవసాయ శాఖ మంత్రిగా



పనిచేసిన వారు రైతుల శ్రేయస్సు గురించి పట్టించుకోలేదని విమర్శించారు. సామాజిక సంక్షేమంలోనూ ఏపీ దేశంలో అగ్రస్థానంలో ఉందని, వృద్ధులు%-%వితంతువులకు నెలకు రూ.4,000 పింఛన్ అందిస్తోందని, తెలంగాణలో రూ.2,016, కర్ణాటకలో రూ.600, తమిళనాడులో రూ.1,000 మాత్రమే ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఎన్టీఆర్ భరోసా పథకంపై ఏపీ ఏటా రూ.33,000 కోట్లు ఖర్చు చేస్తుండగా, తెలంగాణ కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే వెచ్చిస్తున్నదని తెలిపారు. తల్లికి వందనం పథకాన్ని వైసీపీ ఒక్క బిడ్డకే పరిమితం చేస్తే, కూటమి ప్రభుత్వం అన్ని పిల్లలకు వర్తింపజేసిందని, మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తుండగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు కూడా ఉచితంగా అందుతున్నాయని వివరించారు. సంక్షేమ పథకాలతో పేదలు, రైతులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉన్నప్పటికీ పత్రికల్లో వక్రీకరణ, వైసీపీ నేతల అబద్ధాలు మాత్రమే వినిపిస్తున్నాయని, అయితే ప్రజలు నిజాలను గమనిస్తున్నారని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# దేశానికి వెన్నెముకైన రైతును కాపాడుకోవాలి

- సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి
- అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది
- ఇచ్చిన మాట నిలబెట్టకుంటూ రెండో దఫా అన్నదాత సుఖీభవా పథకం నిధులను జమచేసి ఏపీ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- రాయల చెరువును మినీ ప్రాజెక్టుగా మార్చేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి అభినందనలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- సురావారి పల్లెలో పండుగ వాతావరణంలో పి.యం.కిసాన్-అన్నదాత సుఖీభవ కార్యక్రమం

చంద్రగిరి, రామచంద్రా పురం మండలం,సూరావారి పల్లె (ఎల్లో సింగం)

దేశానికి వెన్నుముకగా నిలిచిన రైతును కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు.
మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.
దీనికి అనుగుణంగానే కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తోందని, గత ప్రభుత్వం రైతన్నల సమస్యలను పక్కన పెట్టి , సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చి వ్యవసాయాన్ని విస్మరించినా.అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వారు తెలియజేశారు.
రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత అన్నదాత సుఖీభవ పథకం నిధులు (7000) రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసిన నేపథ్యంలో.. బుధవారం
కడప జిల్లా, కమలాపురం నియోజవర్గం, పెండ్లిమర్రి మండలంలో పి.యం.కిసాన్- అన్నదాత సుఖీభవ రెండవ విడత పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.
ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం,రామచంద్రాపురం మండలం సూరావారిపల్లి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పథకం సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ముఖ్య అతిథులుగా హాజరు కాగా.టిడిపి



చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అతిథులుగా పాల్గొన్నారు.
అంతకు ముందు సూరావారిపల్లి గ్రామానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రామచంద్రా పురం మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఘన స్వాగతం పలికారు.
తర్వాత జరిగిన
పి.యం.కిసాన్- అన్నదాత సుఖీభవ రెండవ విడత పథకానికి సంబంధించిన చెక్కులను చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని అర్హులైన 26062 మంది రైతులకు 17.61 కోట్ల రూపాయలను చెక్కును పంపిణీ చ్టేసారు ఎం పి దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే పులివర్తి నాని.
అలాగే ఎరువులు, వేరుశనగ విత్తనాలు, క్రిమి సంహారక మందులను అందించారు.
అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ... రైతుల పక్షపాతి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ.అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారని చెప్పారు. ఆధునిక పోకడలతో నవీన యుగంలో
వ్యవసాయానికి ప్రాధాన్యత తగ్గుతోందని. ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్తులో వ్యవసాయం కనుమరుగయ్యే ప్రమాదముందని, తిండిగింజలు దొరికే అవకాశం లేకుండా పోతుందని వారు హెచ్చరించారు. అందుకనే అన్నదాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు.
రాయల చెరువును మినీ ప్రాజెక్టుగా మార్చేందుకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న కృషి అభినందనీమన్నారు.
ఇచ్చిన మాట నిలబెట్టకుంటూ రెండో దఫా అన్నదాత సుఖీభవా పథకం నిధులను జమచేసి ఏపీ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నాయకత్వాన్ని బలపరిచేందుకు తామంతా ఐక్యంగా పని చేయాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి ఆరు మండలాలకు చెందిన టిడిపి మండలాధ్యక్షులు, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మొదటి రోజు...




కుప్పం నవంబర్ 19/ ఏ ల్లో సింగం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు ద్రవిడ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక అలీఫ్ మహిళా పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించారు. భువనమ్మతో వేదికను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు

## గ్రామీణ ప్రాంతం నుండి మెరిసిన ఆణిముత్యం



ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 19

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో కర్నూలు జిల్లా అండర్-17 బాలికల కబడ్డీ జట్టుకు కెప్టెన్గా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, హొళగుంద విద్యార్థిని చలువాది భూమిక ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ పాఠశాల బాలల దినోత్సవన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో గెలిచిన బాల బాలికలకు బహుమతులు, పతకాలు ప్రధాన ఉపాధ్యాయులు కబీర్ సాబ్ చేతుల మీదుగా మరియు ఉపాద్యాయినీ, ఉపాద్యాయుల చేతుల మీదుగా విజేతలకు అందించడం జరిగిందన్నారు కెప్టెన్ గా ఎన్నుకోబడిన భూమికకు ఉపాధ్యాయులు విద్యార్థులు చలవది అభినందించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాద్యాలు యూనస్ బాష పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో రైతులకు ఏం చేశారో చెప్పండి

## వైసీపీని సూటిగా ప్రశ్నించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- అన్నదాత సుఖీభవ 2వ విడుత చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- 371మంది రైతులకు రూ.24.73 లక్షల సాయం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకం అందుతుందన్న ఎమ్మెల్యే





అనంతపురంఎల్లో సింగం
గత ఐదేళ్లలో రైతులకు ఏం చేశారో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి సమాధానం చెప్పాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ రెండో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నారాయణపురం పంచాయతీ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి నేతలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన 371 మంది రైతులకు గాను 24 లక్షల 73 వేల రూపాయల మెగా చెక్కును రైతులకు అందజేశారు. లబ్ధిదారులకు ట్రాక్టర్, డ్రిప్పులను సబ్సిడీ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మాది రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఇందులో మొదటి విడతలో 7వేలు అందించామన్నారు. ఇందులో రాష్ట్ర వాటా కింద 5వేల, పీఎం కిసాన్ కింద 2వేల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఇప్పుడు రెండవ విడుతలో కూడా 7వేల రూపాయలు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. నేరుగా రైతుల అకౌంట్లో ఈ డబ్బు జమ అవుతుందన్నారు. గత ప్రభుత్వంలో లాగా టిడిపి సానుభూతిపరులని రైతులకు అన్యాయం చేయలేదన్నారు. ఇప్పుడు రైతు అనే ప్రతి వ్యక్తికి అన్నదాత సుఖీభవ పథకం అందుతోందన్నారు. పార్టీలు, కులాలు ఎక్కడా చూడటం లేదన్నారు. వచ్చే డిసెంబర్, జనవరిలోగా మూడో విడత కింద 6వేల సాయం కూడా అందిస్తామని చెప్పారు. రైతుల గురించి ఏదో చేసినట్టు జగన్మోహన్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంతరం రెడ్డి చెబుతుంటారని.. గత ఐదేళ్లలో వారేం చేశారో సమాధానం చెప్పాలన్నారు. కనీసం ఒక్క ఎకరాకైనా డ్రిప్ ఇచ్చారా అని నిలదీశారు. కనీసం డ్రిప్పు సప్లై చేసిన కంపెనీలకు బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. తామ అధికారంలోకి రాగానే లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చామన్నారు. హార్టికల్చర్ లో జిల్లాను దేశం లోనే నెంబర్ వన్ మార్చుమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువను వందరోజుల్లోనే వెడల్పు చేసి చూపించమన్నారు. కానీ వైసీపీ నాయకులు కాగితాల్లో మాత్రమే 6వేల క్యూసెక్కులంటూ ప్రచారం చేసుకున్నారని విమర్శలు చేశారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు మేలు చేసే విధంగా ట్రాక్టర్లు, డ్రిప్పు పై 18శాతం ఉన్న జీఎస్టీని 5శాతానికి తగ్గించారన్నారు. సోలార్ కూడా సబ్సిడీపై అందిస్తోందన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మరింత సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా హార్టికల్చర్ తోటల పెంపకానికి ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ఎవరికైనా అందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం అందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, కార్యనిర్వహక కార్యదర్శి గాజుల ఆదెన్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగు నాడు రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రఘు, మాజీ ఎంపిటిసి వెంకటేష్, అనంతపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర నాయకుడు సింగవరం రవి, డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నురప్ప, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నాయకులు ఇస్మాయిల్, నెట్టెం బాలకృష్ణ, అశ్విని, మాధవి, వెంకటలక్ష్మి, వరాలమ్మ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్, క్లస్టర్ ఇంచార్జ్ రాజారావు, కటిక బాబ్జీరావ్, భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, టిడిపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాల పెంపు : యార్లగడ్డ

గన్నవరం, నవంబర్ 19 : ఎల్లో సింగం
నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధ్ధవారం గ్రామ సమీపంలోని మామిడితోటల్లో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. నిరుద్యోగ యువత స్వంత గ్రామాలకు దూరంగా పట్టణాల్లో చాలీచాలని వేతనంతో జీవిస్తున్నారని, అలాంటి వారికి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వారి కుటుంబాలు బాగుపడటంతో పాటు, గ్రామాలు సైతం అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గన్నవరం నియోజకవర్గంలో రెండు పారిశ్రామిక వాడలు ఉండగా ఈ రెండిటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకట్రావు వివరించారు. వీరపనేనిగూడెంలో కొత్తగా 47 ఎకరాలను పారిశ్రామికవాడలో విలీనం చేసి 83 పరిశ్రమలు ఏర్పాటుకు భూములు కేటాయించినట్లు చెప్పారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో 170 మందికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయిందని మిగిలిన వారికి త్వరలోనే రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రెండు పారిశ్రామిక వాడలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో పరిశ్రమలు స్థాపించడం వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయం వ్యక్తం



చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, నియోజకవర్గ ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. కార్తీక వన సమారాధనల్లో పాల్గొనటం ద్వారా ప్రజల్లో సమానత్వం, సోధరభావం పెంపొందుతుందని పేర్కొన్న ఆయన ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కార్యదర్శి బోడపాటి రవి, గన్నవరం ఇన్చార్జి సర్పంచ్ పాలడుగు శివరాంప్రసాద్ (నాని), ఎంపీటీసీ పడమట రంగారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కాగితాల నాగరాజు, కార్యదర్శి షేక్ అమీర్, బిజెపి నాయకులు వెంకటకృష్ణ, టిడిపి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, ధరావతు శివ నాగు నాయక్, తిరువీధి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు




గుంటూరు, ఎల్లో సింగం
గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జిల్లా అధ్యక్షులు శ్రీ చిలకా విజయ్ కుమార్ ఆదేశానుసరం, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఆఫీస్ ఇంచార్జి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాన మంత్రి, ధైర్యశాలి అయిన శ్రీమతి ఇందిరా గాంధీ గారి 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆమె అందించిన అద్భుతమైన సేవలు, పేదరిక నిర్మూలన కోసం ఆమె చేపట్టిన 'గరీబీ హటావో' నినాదం, మరియు దేశాన్ని పటిష్టం చేసిన ఆమె పాలనా విధానాలను నాయకులు గుర్తుచేసుకున్నారు.?"ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల్లో ఒకరైన ఇందిరా గాంధీ, దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆమె హయాంలోనే 14 ప్రధాన బ్యాంకులు జాతీయం చేయబడ్డాయి, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించబడింది. అలాగే, 1971లో పాకిస్తాన్‌పై సాధించిన చారిత్రక విజయం భారతమహిళల్లో ఒకరైన ఇందిరా గాంధీ, దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఆమె హయాంలోనే 14 ప్రధాన బ్యాంకులు జాతీయం చేయబడ్డాయి, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించబడింది. అలాగే, 1971లో పాకిస్తాన్‌పై సాధించిన చారిత్రక విజయం భారత దేశ రక్షణ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది."ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న ముఖ్య నాయకులు:లింగంశెట్టి ఈశ్వరావు (మాజీ ఎమ్మెల్యే)బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఆఫీస్ ఇంచార్జి)యన్నం సుధీర్ బాబుబో డపాటి నాగేశ్వరావు అంబట్టి రాతయ?కారుమూరి పరిశుద్ధ రావు బోడపాటి శ్రీనివాస్ రావు?మల్లేశ్వర రావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనమైన నివాళ్లు అర్పించారు

## 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' రెండో విడత నిధుల విడుదల చేసిన కూటమి ప్రభుత్వం

తిరుపతి( సత్యవేడు)ఎల్లో సింగం
సత్యవేడు కేవీబీ పురం లో రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్ కూరపాటి శంకర్ రెడ్డి, పాల్గొనడంజరిగింది. రాష్ట్రంలోని 46.86 లక్షలమంది రైతన్నలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఒక్కో రైతు బ్యాంక్ అకౌంట్ లో రెండో విడత రూ.7వేలు జమ అవుతాయి. ఈ



ఏడాది ఆగస్ట్ 2వతేదీన తొలి విడత నిధులు విడుదల కాగా, రెండో విడత నిధులను రైతన్నల ఖాతాలకు బదిలీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని ఏఎంసీ చైర్మన్ మరియు సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ మరియు సభ్యులు, దేవాలయాల కమిటీ సభ్యులు, అన్ని మండలాల నాయకులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి

**-హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి**
**-బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా**
**-బాబా సమాజానికి సూచించిన మార్గం స్ఫూర్తిదాయం..ఎమ్మెల్యే**

పుట్టపర్తిఎల్లో సింగం

శ్రీ సత్యసాయి బాబా సూచించిన మార్గం మానవాళి అంతటికీ స్ఫూర్తిదాయకమని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న బాబా శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాక నేపథ్యంలో ఆయన పుట్టపర్తికి వెళ్లారు. సహచర ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. దేశంలో సామాన్య భక్తుని వద్ద నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు కొలిచే ఏకైక దైవం సత్యసాయి బాబా అన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవా కార్యక్రమాలను ఎప్పటికీ మరువ లేమన్నారు. కొన్ని లక్షల మందికి బాబా సేవా కార్యక్రమాలు అందుతున్నాయన్నారు. ఆ మహానీయుని ఆశీస్సులు మనపై ఎప్పటికీ ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



# ప్రభుత్వ పథకాలతో రైతుల అభివృద్ధే లక్ష్యం

## అన్నదాత-పీఎం కిసాన్ చెక్కుల పంపిణీ: ఐటీడీఏ అధికారి స్మరణ్ రాజ్

### 11 మండలాల 40,358 మంది రైతులకు రూ.28.23 కోట్లు జమ

రంపచోడవరం నవంబర్ 19(ఎల్లో సింగం ప్రతినిధి): మండలంలో పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రం సమావేశపు హాలులో అన్నదాత - పి ఎం కిసాన్ సుఖీభవ పథకం ద్వారా రైతులకు చెక్కు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రాష్ట్ర ఎస్టి కమిషన్ డైరెక్టర్ శ్రీమతి గొర్లె సునీత ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ఒక్కొక్క రైతుకు రెండో విడతలో 7వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జీడిపిక్కలు, పసుపు, జాఫ్రా, కొండచిపుర్లు తదితరు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటుచేసిన రైతు సేవా కేంద్రాలలో అమ్మే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం మండలంలో 5913 మంది రైతులకు 4 కోట్ల 9 లక్షల 99వేల రూపాయలు, దేవీపట్నం మండలంలో 2729 మంది రైతులకు ఒక కోటి 90 లక్షల 27 వేల రూపాయలు, మారేడుమిల్లి మండలంలో 3496 మంది రైతులకు 2 కోట్ల 45 లక్షల 32వేలు, అడ్డతీగల మండలంలో 5381మంది రైతులకు మూడు కోట్ల 76 లక్షల 45 వేలు, గంగవరం మండలంలో 4161 మంది రైతులకు 2 కోట్ల 73 లక్షల 27 వేలు, రాజవొమ్మంగి 5490 మంది రైతులకు 3 కోట్ల 76 లక్షలు, వై. రామవరం మండలంలో 5206 మంది రైతులకు 3 కోట్ల 69 లక్షల 54 వేలు, చింతూరు మండలంలో 2807 మంది రైతులకు 1 కోటి 94 లక్షల 73 వేలు, కూనవరం మండలంలో 1501 మంది రైతులకు 1 కోటి 8 లక్షల 29 వేలు, విఆర్ పురం మండలంలో 652 మంది రైతులకు 67 లక్షల 54 వేలు, నెల్లిపాక మండలంలో 3022 మంది రైతులకు 2 కోట్ల 11 లక్షల 90 వేలు రూపాయలు మొత్తం 11 మండలాల్లో 40358 రైతులకు గాను 28 కోట్ల 23 లక్షల 30 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వ నిబంధన ప్రకారం జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ఎస్టి కమిషన్ డైరెక్టర్ శ్రీమతి గొర్లె దెబోరా సునీత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగపరచుకొని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న డబ్బులు తిరిగి ౦తులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న డబ్బులు తిరిగి



వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా వ్యవసాయదారులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు సచివాలయాలలో సంబంధిత అధికారులకు సంప్రదించాలని ఆమె అన్నారు. మన గిరిజన ప్రాంతంలో రైతులు పండించిన పంటలు కోతులు పాడుచేయుచున్నయని కోతులు నివారించే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఏజెన్సీలో ప్రతి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెంది మీ మీ కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని రైతులను ఆమె కోరారు. ముందుగా ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ చెక్కును రైతులకు అందజేయడం జరిగింది అదేవిధంగా కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వచ్చిన రైతులకు ఒక్కొక్క కొబ్బరి మొక్క రైతులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రామ్మోహనరావు, కె. సావిత్రి, పీహెచ్ఓ దేవాదనం ,కె వి కే సైంటిస్టులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ వెంగయ్య, రంప సర్పంచ్ శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారులు కె. లక్ష్మణరావు, సావిత్రి, సిహెచ్ శివ శ్రీనివాస్, పి చక్రధర్, ఎం.కె.సుజాత, కె.విశ్వనాథం, వెంకటేశ్వరరావు, సత్య దేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడును పరామర్శించిన ఎమ్మెల్యే

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ఉపాధ్యాయుడు బలగ బలరాం మాస్టారు భార్య బలగసింహాచలమమ్మ బుధవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



బుధవారం సాయంత్రం పరామర్శించారు. బలరాం మాస్టారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ఎమ్మెల్యే విజయచంద్ర వేడుకున్నారు. ఈ మేరకు బలరాం మాస్టారుకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# టీడీపీ నాయకుడు చోంపి అప్పలస్వామి మరణం తీరని లోటు,కుటుంబాన్ని పరామర్శించి నివాళి అర్పించి, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

రంపచోడవరం నవంబర్ 19 (ఎల్లో సింగం ప్రతినిధి) :అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, రంగశిల పంచాయతీ, సిమిలీగూడ గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చోంపి అప్పలస్వామి బైక్ యాక్సిడెంట్ లో



స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న రాష్ట్ర జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులుబి కిడారి శ్రావణ్ కుమార్ అప్పలస్వామి స్వగ్రామం సిమిలీగూడ గ్రామంలో చేరుకొని చోంపి అప్పలస్వామి పార్థివాదేహన్ని పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం చోంపి అప్పలస్వామి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చోంపి అప్పలస్వామి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చోంపి అప్పలస్వామి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనిదని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ధైర్యంగా ఉండాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబర్ సివేరి అబ్రహం, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్,టీడీపీ నాయకులు మురళి, భాస్కర్ రావు,మత్యారాజు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వ సమగ్ర దృష్టి

## - 2025-26 కాఫీ కొనుగోలు ధరలను ప్రకటించిన GCC చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




**రంపచోడవరం నవంబర్19(ఎల్లో సింగం ప్రతినిధి):** పాడేరు, అల్లూరి సీతారామ రాజు జిల్లా రాజ్యంలో రైతు, ముఖ్యంగా గిరిజన రైతు అభివృద్ధిని ముఖ్యం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి విజన్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ప్రజాప్రతినిధిత్వం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆధునిక పరిపాలనా దృక్పథం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి గారి కట్టుబాటుఈ మొత్తం నాయకత్వం కలిసి గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి దారితీస్తోంది. ఈ దిశగా గిరిజన రైతుల బలహీనతలను పరిగణనలోకి తీసుకుని, గిరిజన సహకార సంస్థ (%+జజ%) 2025-26 కాఫీ సీజన్‌కు కొనుగోలు ధరలను అధికారికంగా ప్రకటించింది. అటవీ ప్రాంతాల్లో కాఫీ సాగు మీద ఆధారపడిన వేలాది గిరిజన కుటుంబాలకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది.

GCC చైర్మన్ శ్రీ కిడారి శ్రావణ్ కుమార్ గారు మాట్లాడుతూ "సీఎం చంద్రబాబు గారి స్పష్టమైన మార్గదర్శకత్వంలో మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి రైతు పక్షపాత దృష్టితోనే ఈ కొనుగోలు ధరలను నిర్ణయించగలిగాం. గిరిజన రైతుల కోసం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి గారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రభుత్వం మాటలు కాదు చర్యలతో రైతుకు న్యాయం చేస్తోంది" అన్నారు.

2025-26 కాఫీ కొనుగోలు ధరలు (GCC):
అరబికా పార్చ్‌మెంట్ - రూ. 450/- కిలోకు
అరబికా చెర్రీ - రూ. 270/- కిలోకు
రోబస్టా చెర్రీ - రూ. 170/- కిలోకు

కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత గిరిజన ప్రాంతాల్లో పారదర్శక వ్యవసాయ విధానాల అమలు వేగవంతమైంది. మధ్యవర్తుల జోక్యాన్ని తగ్గించడం, రైతుకు నేరుగా లాభం చేరేలా వ్యవస్థను బలోపేతం చేయడయిఇవి అన్నీ సీఎం చంద్రబాబు గారి పాలనలో సాధ్యమవుతున్నాయని ప్రజలు భావిస్తున్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి రైతు అనుసంధానం, మంత్రి లోకేష్ గారి డిజిటలైజేషన్ చర్యలు, మంత్రి సంధ్యారాణి గారి గిరిజనాభివృద్ధి పై నిబద్ధతుఇవి అన్నీ కలిసి గిరిజన రైతుల జీవితంలో సానుకూల మార్పులు తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో GCC తీసుకున్న కాఫీ కొనుగోలు నిర్ణయం గిరిజన రైతుల స్థిరత్వం, భరోసా కోసం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తుంది.

గిరిజన రైతులు ఏజెన్సీ ప్రాంతాల్లో నేరుగా GCC కేంద్రాల్లో తమ కాఫీని విక్రయించడం ద్వారా మధ్యవర్తుల దోపిడీ పూర్తిగా తగ్గుతుందని అధికారులు తెలిపారు. గిరిజన రైతుల ఆదాయం పెంచడం, సరైన ధరకు పంట కొనుగోలు చేయడం, మార్కెట్ లో స్థిరత్వం ఇవ్వడయిఇవి కూటమి ప్రభుత్వ గిరిజనాభివృద్ధి పట్ల ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం అని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.కాఫీ కొనుగోలు మరియు ఇతర వివరాల కోసం రైతులు తమ సంబంధిత %+జజ% కేంద్రాలను సంప్రదించవచ్చు.

# 'అన్నదాత సుఖీభవతో ' రైతులకు భరోసా...

## రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ




**దేవీపట్నం నవంబర్ 19 (ఎల్లో సింగం ప్రతినిధి):** రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష విజయభాస్కర్ ఆదేశాలతో దేవీపట్నం ఆర్ బి కె లో జరిగిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ ప్రారంభించారు. రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం- పిఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని వారు అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందని అన్నారు. అంతేకాకుండా సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులు జమ చేసేందుకు సిద్ధమైంది. 46,85,838 రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లను రేపు విడుదల చేయనుంది ప్రభుత్వం. కేంద్రం వాటా రూ.2000, రాష్ట్ర వాటా రూ.5000 చొప్పున మొత్తం రూ.7000 వేలు అందించనుంది. రెండు విడతల్లో కలిపి అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.6309.44 కోట్లను రైతులకు అందించింది. రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ఈ ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం.. మన ప్రభుత్వం అని కొనియాడారు.ఎన్నికల హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు రూ. 20 వేలు అందజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ నాయకత్వంలో రంపచోడవరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో మండల తెలుగు రైతు అధ్యక్షులు సారపు రాంబాబు. మండల బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు. మాజీ ఎంపీటీసీ ముచ్చు సత్యనారాయణ. గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్ధ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి. నీటి సంఘం అధ్యక్షులు చవళం రామకృష్ణ. గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్.,




విజయనగరం జిల్లా ఎస్. కోటలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన యువ సమ్మేళనం కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, యువతతో మమేకమయ్యారు. శ్రీ సత్యసాయి దివ్యామృతం మరియు రాంకీ ఫౌండేషను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులు జిల్లా ఎస్పీకి సాదరంగా స్వాగతం పలికగా, జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలనం చేసి, కార్యక్రమంను ప్రారంభించారు.

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - విద్య, వైద్యం అందించడంతోపాటు ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను సత్యసాయి బాబా చేపట్టి, శ్రీ సత్యసాయిబాబా అందరి మనస్సులో చిరస్థాయిగా నిలిచారన్నారు. అదే స్ఫూర్తితో ఎస్.కోట ప్రాంతంలో కేన్సర్ ఆసుపత్రి నిర్మాణంను శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులైన స్వామి చేపట్టడం వలన ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్ధులు చదువుతోపాటు సాంకేతికంగా వచ్చే మార్పులను గమనిస్తూ, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో విద్యార్ధులు విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్ధులు తమ నైపుణ్యాలను మెరుగువర్చుకొని, తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు ఎదిగి, మంచి విజయాలను సాధించాలన్నారు. యువత క్రొత్త క్రొత్త రంగాల్లో అడుగుపెట్టి, రాబోయే తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. సైబరు మోసాలకు గురికాకుండా ప్రతీ ఒక్కరూ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. చదువుకొనే సమయంలో విద్యార్ధులు చెడు మార్గంలో పయనించకుండా లక్ష్య సాధన వైపు నడవాలన్నారు. మద్యం, గంజాయి వంటి అలవాట్లకు లోను కావద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని యువతను కోరారు. డిజిటల్ అరెస్టు, సైబరు నేరాలు పట్ల అవగాహన పెంచుకొని, మీ ప్రాంతంలో ఉండే పెద్దలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులు స్వామి, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఈఓ రవి ఈశ్వరపు, రామగోపాల్, శ్రీకాంత్, రాజు, పావని, విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట సిఐ వి.ఎన్. మూర్తి మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# లగేజీ కౌంటర్ లో పనిచేసే లోకేష్ కు మెరుగైన వైద్యం అందించాలి.!

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి .సుబ్రహ్మణ్యం డిమాండ్!!

**తిరుపతి (ఎల్లో సింగం)** తిరుమలలో లగేజీ కౌంటర్లో డ్యూటీ నిమిత్తం మంగళవారం తిరుపతి నుండి తిరుమల కి స్కూటర్లో వెళ్తున్న క్రమంలో తిరుమల ఘాట్ రోడ్డులో రాయి జారిపడి తల మీద పడడంతో తీవ్రమైన గాయమైంది. వెంటనే అశ్విని హాస్పిటల్ కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చేరి ఐసీయూలో చికిత్స పొందుతున్నారని, లోకేష్ కు మెరుగైన వైద్యం టిటిడి అందించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.లోకేష్ కోలుకొని డ్యూటీ కి వచ్చేంతవరకు జీతం చెల్లించాలని, వైద్య ఖర్చులను టిటిడి భరించాలని కోరారు. మెరుగైన వైద్యం అందించడానికి టిటిడి యాజమాన్యం సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. టి. సుబ్రమణ్యంసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**నందలూరు నవంబర్ 19,(ఎల్లో సింగం ప్రతినిధి)** నాగిరెడ్డిపల్లె గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవము ఘనంగా నిర్వహించారు. భక్తుల నినాదాలతో, భజనలతో,ప్రత్యేక పూజా కార్యక్రమాలతో దేవాలయ ప్రాంగణం పుణ్యక్షేత్రంలా మారింది.ఈ కార్యక్రమానికి రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు,అలాగే నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ హాజరై స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు.గ్రామోత్సవం సందర్భంగా నిర్వహించిన అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వారు పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు

# రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
అన్నదాత మదుపుల కొరకు ఆలోచన చేసి ఏటా రూ. 20వేలు ఇచ్చే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.బుధవారం పాచిపెంట మండలంలో అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కడ బటన్ నొక్కగానే ఇక్కడ రైతుల ఖాతాలలో డబ్బులు పడిపోయాయని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతుండగానే డబ్బులు పడిపోవడం అదే కూటమి ప్రభుత్వమని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద ?20,000 ఇస్తామని ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన ?7,000 రూపాయలు వేసుకున్నామని గుర్తుచేశారు. ఈ రోజు మరలా రెండో విడత కింద ?7,000 వేసుకుంటున్నట్లు చెప్పారు. మరో మూడు మాసాల్లో మళ్ళీ ?6,000 మూడో విడత అందజేసి, మొత్తంగా. ?20,000 రూపాయల్ని అన్నదాతకు మదుపుల నిమిత్తం అందిస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం ఇదని పేర్కొన్నారు. రైతులందరికీ మదుపులకు డబ్బులు కావాలని, రైతుల ఖాతాల్లో డబ్బులు పడితే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో నిన్న మనం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. 24 గంటల్లో డబ్బులు పడతాయంటే, కేవలం రెండు గంటలు మూడు గంటల్లోనే ఖాతాల్లో పడినటువంటి రైతులు కూడా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రతి నీటి ప్రాజెక్టులో కూడా చేప పిల్లలు వేసుకోవడానికి రెడీ చేసుకున్నామని, . నిన్ననే వెంగళరాయ సాగర్ ప్రాజెక్టులో 4 లక్షల చేప పిల్లలు వేసుకోవడం కూడా జరిగిందని తెలిపారు. సాలూరు నియోజకవర్గంలోని మక్కువలో 7,500 మందికి ఈ రోజు అకౌంట్ లో డబ్బులు పడ్డాయని, సాలూరు మండలం, టౌన్ కలిపి దాదాపు 11, 078 మందికి డబ్బులు పడినట్లు చెప్పారు. పాచిపెంటలో 5,881 మందికి, అలాగే మెంటాడలో 7,280 మందికి డబ్బులు పడ్డాయని, మొత్తంగా సాలూరు నియోజకవర్గంలో 31,531 మందికి ఈ రోజు డబ్బులు జమ కాబడినట్లు మంత్రి వివరించారు. ఇంతమంది రైతుల ఇళ్లల్లో ఈ రోజు దీపం వెలుగుతుందని, కుటుంబాల్లో ఆనందం ఉంటుందన్నారు. ఈ రోజు మొత్తంగా 22 కోట్ల రూపాయలు కేవలం మన సాలూరు నియోజకవర్గంలో డబ్బులు జమకాబడిన విషయాన్ని ప్రస్తావించారు. పాలకొండ నియోజక వర్గంలో 33 వేల మంది, కురుపాం నియోజక వర్గంలో 39 వేల మంది, పార్వతీపురం నియోజక వర్గంలో 26 వేల మంది, సాలూరు నియోజక వర్గంలో 31,500 మంది వెరసి 83.32 కోట్లు జిల్లాలో జమ అయినట్లు మంత్రి తేల్చిచెప్పారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే మొదటి విడత నిధులు జమకాబడ్డాయని, రెండో విడత నిధులు కూడా



కొందరి రైతుల ఖాతాల్లో నిధులు జమ కాబడటంతో రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, ప్రతీ రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. పంటలకు, పచ్చదనానికి, సహజసిద్ధంకు మారుపేరుగా ఉండే ఈ జిల్లాలో ఒకే పంటను వేయడం వలన రైతులు నష్టపోతున్నారని అన్నారు..ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోవాలని, నానో యూరియా, డిఏపిల వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని గుర్తుచేశారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, వాటిని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారీల మాటలు విని మోసపోవద్దని, రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వమే కల్పించి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. తద్వారా రైతులు గిట్టుబాటు ధరను పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ 107 జయంతి

**ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 19**
మండల కేంద్రమైన హొళగుంద లోని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమానుల్లా మరియు కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో భారతమాత ముద్దుబిడ్డ దివంగత నేత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 107 జయంతి కార్యక్రమం హొళగుంద మండలం లో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల అధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు

ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అమానుల్లా మాట్లాడుతూ భారతదేశంలో మొదటి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆధునిక ప్రపంచంలో ప్రధానమంత్రి పదవిని చేపట్టిన రెండవ మహిళ రెండవ మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు ఒకటిన్నర దశాబ్దం పాటు భారతదేశానికి ప్రధానిగా ఉండి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందిన ఇందిరా గాంధీ గరీబి హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి నిరుపేదలకు మూడు సెంట్లు నివాస స్థలము మరియు ఆ స్థానంలో ఉండడానికి గూడు ఇచ్చిన ఘనత ఇందిరాగాంధీకి సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం అమానుల్లా ధీమా వ్యక్తంచేశారు. ఇందిరాగాంధీ మనుమడు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేదేశంలో ఉన్న పేద ప్రజల పేదరికం ని దూరం చేస్తానని కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే వెన్నుముక లాంటి రైతుల కోసం రైతు రుణాలు కూడా దేశం మొత్తం మీద మాఫీ చేస్తానని కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ హామీ ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు



ఉన్నత స్థానాల్లో ఉన్న దానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సహాయం చేస్తుందని రాహుల్ గాంధీ చెప్పారన్నారుకాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు గమనించికాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి గెలిపించాలనికాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ అమానుల్లా కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా వస్తుంది అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని కాంగ్రెస్ మండల కన్వీనర్ అమానుల్లా ధీమా వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం ఓటు చోర్ గద్ది చోడ్ దేశం మొత్తం మీద ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ త్వరలో రాహుల్ గాంధీ ఎన్నికల కమిషనర్ కి ఐదు కోటి సంతకాల సేకరణ ఎన్నికల కమిషనర్ కు ఇవ్వడం జరుగుతుందనీ భారతదేశంలో ఎన్నికలు న్యాయ పరంగా ఎన్నికలు జరగాలని ఇండియా కూటమి కి చెందిన ప్రజా ప్రతినిధులుఅందరూ కలిసి ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా జరగాలని కోరుతున్నారన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రోడ్డు మీద సంచరిస్తున్న పశువులతో ప్రజలకు ఇబ్బందులు

**నందలూరు నవంబర్ 19,(ఎల్లో సింగం ప్రతినిధి)**
నందలూరు కడప ప్రధాన రహదారిపై సాయంత్రం సమయంలో పశువులు రోడ్డుమీద సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న దృశ్యం కనిపించింది.రోడ్డు మధ్యలో ఆవులు,దూడలు తిరుగుతుండడంతో వాహనాలు నెమ్మదిగా కదలాల్సి వచ్చింది.ఈ కారణంగా చిన్న చిన్న ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.ప్రతిరోజూ ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.పట్టణంలో నిర్లక్ష్యంగా వదిలేసిన పశువుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పశువులను రోడ్డుపైకి రానీయకుండా యజమానులకు నోటీసులు ఇవ్వడంతో పాటు పంచాయతీ స్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# వీరవల్లిలో అన్నదాత-సుఖీభవ

## రెండో విడత నిధులు విడుదల




**బాపులపాడు, నవంబర్ 19**
కృష్ణా జిల్లాలోని బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత–సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ..., రైతులే దేశానికి వెన్నెముక అని, వారి ఆర్థిక భరోసా కోసం ప్రభుత్వం 'అన్నదాత–సుఖీభవ' వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రెండో విడత నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, ఈ సహాయం రైతులు పెట్టుబడుల కోసం ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ విప్ వెంకట్రావు మాట్లాడుతూ..., రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గన్నవరం నియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ..., ఈ నిధులు పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేశామని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా వీరవల్లి మరియు చుట్టుపక్కల ప్రాంతాల రైతులు లబ్ధి పొందారు.

# ఒక అరుదైన దృశ్యం

ఈ రూపం చూస్తే రాష్ట్రంలో గుర్తు పట్టలేని వారు అరుదు..ఏవరంటారా మూడుమార్లు ఎమ్మెల్యే... ఒక్కసారి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రివర్యులు వారే సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే డా: పరసా రత్నం గారు. కొందరు వార్డు మెంబర్ అయితే చాలు జనం మాట మరచి భలే పోజులు కొడుతూ తిరిగే నేటి నాయకులు ఉండగా... జనమే తన కుటుంబ సభ్యులు గా వారి అభివృద్దే ఊపిరి గా నేటికి జీవిస్తున్న ఈ మహా మనిషి.. అంబెడ్కర్ పూలే ఆశయాలు "మది" నంతా నింపుకొని వారి అడుగుజాడల్లో పయనిస్తూ నిరంతరం శ్రమిస్తూ...19.11.25 రాత్రి 9 గంటల సమయంలో సాధారణ ప్రయాణికుడిలా విజయవాడ రైల్వే స్టేషన్లో నరసాపురం ఎక్స్ ప్రెస్ రైలులో ప్రయాణించుటకు వేచి ఉండగా నా సెల్ ఫోన్ కెమెరా కు చిక్కిన దృశ్యం

# దిగ్విజయంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం

నాయుడుపేట శ్రీనివాసా కళ్యాణమండపం లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సూళ్లూరుపేట నియోజకవర్గం రైతులకు రూ 18 కోట్లు రైతుల ఖాతాలలో జమచేయడం జరిగినది కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పాల్గొనడం జరిగినది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీసూళ్లూరుపేట నియోజక వర్గానికి ?రైతు సంక్షేమానికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత సమన్వయంతో పనిచేస్తున్నాయి. దీనిలో భాగంగా, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని రైతులకు పెట్టుబడి సహాయం అందించే కార్యక్రమాని నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.?భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద రూ 2,000 (కేంద్ర ప్రభుత్వం) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద రూ 5,000 (రాష్ట్ర ప్రభుత్వం) ం మొత్తం ఒక్కో రైతుకు రూ 7,000 పెట్టుబడి సహాయం అందించబడింది. ఈ కార్యక్రమానికి డా. నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు అధ్యక్షత వహించి, రైతులకు పెట్టుబడి సహాయాన్ని విడుదల చేశారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్ర రైతుల బలోపేతం. మొత్తం సహాయం ఒక్కో రైతుకు: రూ 7,000/– చొప్పునసూళ్లూరుపేట నియోజకవర్గంలోని 26,526.మంది రైతులు లబ్ధిదారులుకు రూ 18 కోట్లు నిధులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమచేయడం జరిగినది ?ఈ సందర్భంగా డా. నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, కేంద్ర%–%రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరూ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. మా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమే. రైతు బలపడితే రాష్ట్రం బలపడుతుంది. మాసూళ్లూరుపేట రైతుల కోసం అన్ని విధాలుగా పనిచేస్తూనే ఉంటాను," అని పేర్కొన్నారు.ఆమె యూరియా కొరతపై భరోసా ఇస్తూ యూరియా కొరత ఎక్కడా రానివ్వము. ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతు సేవా సహకార సంఘం చైర్మన్లు, డైరెక్టర్లు కలిసి రైతులకు ఎరువులు ఎటువంటి ఇబ్బంది లేకుండా అందించేందుకు సమన్వయంతో పనిచేస్తున్నారు అని తెలిపారు. సమన్వయంతో పనిచేస్తున్నారు అని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర,ఆర్ డి ఒ కిరణ్మయి , జేడీ అగ్రికల్చర్ (వ్యవసాయ సంయుక్త సంచాలకులు), కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతు సోదరులు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## సచివాలయం ముందు ఉన్న ఇంటి నిర్మాణ పనులను ఆపండి

### తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన నేరనికి గ్రామస్తులు

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 19

మండల పరిధిలోని నేరనికి గ్రామంలో సచివాలయం ముందు చేపడుతున్న ఇంటి నిర్మాణ పనులను వెంటనే ఆపాలని తాసిల్దార్ నిజాముద్దీన్ కు నెరనికి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వివాదంలో ఉన్న సచివాలయం ముందు ఉన్న ప్రైవేటు వ్యక్తులు చేపడుతున్న ఇంటి నిర్మాణ పనులను వెంటనే ఆపి వారికి కొత్తగా మరొక చోటును చూపించి పాత పట్టాను రద్దు చేయాలని నెరనికి గ్రామస్తులు రెవిన్యూ తహసిల్దారు నిజాముద్దీన్ కు వినతి పత్రం అందించారు. గతంలో ఇచ్చిన పట్టాను రద్దుచేసి కొత్త స్థలాన్ని చూపించాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన తాసిల్దారు నిజాముద్దీన్ గ్రామస్తులు ఇచ్చిన వినతిని పరిష్కరించి త్వరలోనే చర్యలు చేపడతామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో నెరనికి గ్రామస్తులు బోయ మల్లికార్జున తిమ్మప్ప కాసీమ్ సాదాకలి భంభం స్వామి మల్లయ్య గౌడ మల్లయ్య గాది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు

దేవీపట్నం నవంబర్ 19(ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామం లో రైతు సేవ కేంద్రం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శ్రీ గోళ్ళ చంటి బాబు ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మండల అధ్యక్షులు గొళ్ల చంటిబాబు గారు మాట్లాడుతూ రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం అమ్మాలని, ఏ రైతు కూడా నాణ్యత ప్రమాణాల ప్రకారము ఉన్న తన పంటని కనీస మద్దతు ధరక కన్న తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని, దళారులు లేదా మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో మన రైతన్నలు నష్టపోకూడదని, మోసపోకూడదని ఈ రైతు సేవా కేంద్రాలు రైతు కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేశామని చెప్పడం జరిగింది. అలాగే రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లో తమ యొక్క ఎకౌంట్లోకి నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ రెండో విడత డబ్బుల్ని ఈరోజు రైతులు అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో కూటమి ప్రభుత్వం ముందు బాటలో ఉందని మండల అధ్యక్షులు వారు వివరంగా చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్ రావు గారు, ఇందుకూరుపేట సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు గారు,మాజీ



మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు గారు,మాజీ మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు గారు సొసైటీ మెంబర్ పల్లపాటి నాగేశ్వరావు గారు,మండల రైతు అధ్యక్షులు శారపు రామారావు దొరగారు, మండల బిజెపి అధ్యక్షులు కారం రామన్నదొరగారు జనసేన నాయకులు దివిటి అంజిబాబు గారు,మాజీ జిల్లా వాణిజ్యభాగం కొత్తపల్లి అన్నారం, యూనిట్ ఇంచార్జ్ అడబాల వీరభద్రం,పుట్టపల్లి మల్లేష్, ఐటిడిపికార్యదర్శి తాళ్లూరి కుటుంబ రెడ్డి,తెలుగు యువత ఉపాధ్యక్షులు తుర్రం వంశి,రేలంగి రాంబాబు,పిరుగాని ఏసు, పోతుల వాసు,%=ఢ=ఋ% గారు,మండల %=×% గారు, మండల వ్యవసాయ శాఖ%ూూ%గారు,మరియు సిబ్బంది,రైతులు,కూటమి నాయకులందరూ పాల్గొన్నారులి

## గ్రామంలోని త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తాం

### జోరుగా సాగుతున్న సంపు నిర్మాణ పనులు

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద, నవంబర్ 19

హొళగుంద మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సంప్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుందని దాదాపుగా 50 శాతం పనులు పూర్తయ్యాయని త్వరలోనే త్వరలోనే మిగిలిన 50 శాతం పనులు కూడా పూర్తి చేస్తామని ఎంపీపీ తనయుడు ఈసా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు శేషప్పలు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2.5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం గల నీటి సంపును 19 లక్షల జిల్లా పరిషత్ నిధులతో తాగునీటి సంప్ ను నిర్మిస్తున్నారు.నీటి సంప్ నిర్మాణ పనులను సోమవారం జడ్పిటిసి బావ శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈసా,ఎంపీటీసీ



మల్లికార్జున,నాయక్ తదితరులు పరిశీలించారు.సంప్ నిర్మాణంతో మేజర్ గ్రామపంచాయతీలో తాగునీటి ఎద్దడి తగ్గుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పాఠశాల విద్యార్థుల మినరల్ వాటర్ ప్లాంట్ కోసం కంబాల 20,000 రూపాయలు విరాళం

రంపచోడవరం నవంబర్ 19 (ఎల్లో సింగం ప్రతినిధి):



గోకవరం మండలం గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో 70 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.పాఠశాల విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఉంది. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహాయం అందించాలని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు.విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారిని గతంలో కోరారు. స్పందించిన ఆయన సహకారం అందిస్తానని తెలిపారు.దీనిలో భాగంగా బుధవారం గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద పాఠశాల టీచర్ సిద్ధాబత్తుల సునీల్ కుమార్ కు వాటర్ ప్లాంట్ నిమిత్తం కంబాల శ్రీనివాసరావు గారు 20,000 రూపాయలు విరాళం అందజేశారు...బి

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



నందలూరు నవంబర్ 19,(ఎల్లో సింగం ప్రతినిధి)

నాగిరెడ్డిపల్లె గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవము ఘనంగా నిర్వహించారు. భక్తుల నినాదాలతో, భజనలతో,ప్రత్యేక పూజా కార్యక్రమాలతో దేవాలయ ప్రాంగణం పుణ్యక్షేత్రంలా మారింది.ఈ కార్యక్రమానికి రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు,అలాగే నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ హాజరై స్వామివారిని ప్రత్యేకంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు.గ్రామోత్సవం సందర్భంగా నిర్వహించిన అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వారు పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు.గ్రామోత్సవంలో తిప్పాయపల్లె ప్రశాంత్,సాయి రాజు,స్థానిక భక్తులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావడంతో కార్యక్రమం రద్దీగా, గ్రామోత్సవంలో తిప్పాయపల్లె ప్రశాంత్,సాయి రాజు,స్థానిక భక్తులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావడంతో కార్యక్రమం రద్దీగా,ఎంతో భక్తి శ్రద్ధల మధ్య సాగింది.గ్రామోత్సవ నిర్వహణను విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలు, భక్తులు అభినందనలు తెలిపారు.

# భారతదేశ ఐక్యతను చాటిచెప్పిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

## ఎంపీ పాక సత్యనారాయణ, ఎమ్మెల్యే విజయ్ చంద్ర - విద్యార్థిని విద్యార్థులతో భారీ ఐక్యత ర్యాలీ

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- భారతదేశ ఐక్యతను మాజీ హోమ్ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రపంచా నికి చాటి చెప్పారని పార్లమెంటు సభ్యులు పాక సత్యనారాయణ, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. దేశ ఐక్యతను చాటి చెబుతూ బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దగల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వరకు విద్యార్థిని విద్యార్థులతో ఐక్యత ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత హైదరాబాద్, ట్రావెల్ కోడ్, జమ్మూ కాశ్మీర్, జునాగడ్ తదితర సంస్థాధిపతులు దేశంలో కలవకుండా స్వతంత్రంగా ఉండేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రయత్నించారని అన్నారు. ఐక్యత అంటే ముందుగా గుర్తుకొచ్చేది సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. దేశమే ముందు ఆ తర్వాత ఏదైనా అనుకున్నగొప్ప వ్యక్తిని ఈరోజు మనం స్పందించుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశం కోసం అహర్నిశలు పోరాడిన వారిలో వల్లభాయ్ పటేల్ ఒకరిని, మహానుభావులను ఎప్పుడూ మనం స్మరించుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలని, దేశం కోసం పోరాడాలని అన్నారు. హోమ్ మినిస్టర్ గా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ అకండ భారతదేశాన్ని నిర్మించారని అన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తించి ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహాన్ని నెలకొల్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## అమిర్ పేట చౌరస్తాలో స్వర్గీయ n t r విగ్రహం ఏర్పాటు పై సీఎం కి లేఖ

తెలంగాణ రాజధాని హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలుగు ప్రజలకు రాజకీయ చైతన్యం తెచ్చి చైతన్య వంతులని చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ గారు 9నెలల లోపున తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ఐ పార్టీ ని అధికారం నుండి దించిన స్వర్గీయ ఎన్టీఆర్ గారు మండల వ్యవస్థ తెచ్చి ప్రజలకు ప్రభుత్వం కీ దగ్గర చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో మా బీసీ లకి రాజకీయ వైభవం తెచ్చి శాసన సభ్యులను మంత్రి గా చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ హయాంలో ఒక రూపాయి అవనితీ లేక పోవడం ద్వారా అవినీతి కీ ఆమడ దూరంగా ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ గారు కాంగ్రెస్ ఐ పార్టీ కీ వ్యతిరేకం గా టీడీపీ పార్టీ ని స్థాపించి నంద్యాల లొ ఒక తెలుగు బిడ్డ స్వర్గీయపీవీ ప్రధాన మంత్రి కావాలి అనే సదుద్దేశ్యం తో పొటి పెట్టక పైవి నరసింహ రావు గారిని నంద్యాల నుండి 5లక్షల బంపర్ మెజారిటీ తో గెలిపించిన స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ చాణుక్యుడి గా నేషనల్ ఫ్రంట్ పేరున జాతీయ స్థాయి లొ కాంగ్రెస్ ఐ పార్టీ ని ఎదురించన నందమూరి తారక రామారావు



గారు సినిమా పరిశ్రమ లొ యుగ పురుషుడు గా శ్రీరాముడు శ్రీకృష్ణుడు శివుడు కర్ణుడు సుయొదనుడు పాత్ర లు వేసి దేవుడు ఇలా ఉంటాడు అన్పించేలా? భక్తి భావన పెంచిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం అమిర్ పేట చౌరస్తా లొ ఏర్పాటు చెయ్యాలి అని తెలుగు చలన పరిశ్రమ ఖ్యాతి పెంచిన స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ తెలుగు సినిమా పరిశ్రమ లొ తొలి కలర్ చిత్రం తొలి సినిమా స్కోప్ తొలి 6ట్రాక్ స్టీరియో ఫోన్ రికార్డు చిత్రం ద్వారా ఎంపీ గా కాంగ్రెస్ ఐ పార్టీ ద్వారా ఏలూరు నుండి గెలిచిన స్వర్గీయ కృష్ణఅభిమాన సంఘాల ద్వారా సీఎం గారికి జూబ్లీహిల్స్ లొని నానాక్ రామ్ గూడా చౌరస్తా లొ స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ కాంశ్య విగ్రహం ఏర్పాటు చేయాలి అని సీఎం శ్రీ రేవంత్ సార్ ను కోరుతుఆంధ్రప్రదేశ్ మాజి సీఎం నటరత్న స్వర్గీయ పద్మశ్రీ ఎన్టీఆర్ కాంశ్య విగ్రహం ఏర్పాటు జనవరి 18న ఎన్టీఆర్ 31వర్తంతి సందర్భంగా ఏర్పాటు పై ఏ%తీవఝుత్ తీవఽఽఎ (ఇ%)ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము జోహార్ ఎన్టీఆర్ స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ అమర్ హై నమస్కారం లతో మీ..1.. కొలిపాక తులసి దాస్ హై కోర్ట్ న్యాయ వాది పోపా పద్మశాలి సొసైటీ హైదరాబాద్ ప్రతినిధి 2 అసలా అంజయ్య సూపర్ స్టార్ కృష్ణ ఫాన్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు 3విష్ణు మహేష్ ఫాన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బోడుప్పల్ 4 కిరణ్ తెలుగు దేశం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి 5 శ్రీనివాస్ మహేష్ బాబు ఫాన్స్ క్లబ్ హైదరాబాద్అధ్యక్షులు 7601044470కొలిపాక కిరణ్ %అ% తెలుగు దేశం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి తెలుగు వీర మహిళను ప్రభుత్వం గుర్తిస్తుంది

**-భవిష్యత్తులో సముచిత స్థానాలను కల్పిస్తాం**

**-మహిళలను ఐక్యంగా ఉండటానికే తెలుగు వీర మహిళ బోనెల అనూష ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం**

**-కార్తీక వనభోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ఎన్నికల్లో పార్టీ కోసం కృషిచేసిన ప్రతి మహిళను ప్రభుత్వం గుర్తించి వారికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానాలను కల్పించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు.బుధవారం సీతానగరం మండలం జోగింపేట రిసార్ట్ లో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సతీమణి, టీడీపీ మహిళా విభాగం నాయకురాలు బోనెల అనూష ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన కార్తీక వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభ వేదికపై ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా వీర మహిళలు అని, ఈ ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మీరంతా కృషి చేయడం మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా వీర మహిళలు అని, ఈ ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మీరంతా కృషి చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీగా, జెడ్పీటీసీగా పోటీ చేసే దానికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈరోజు మహిళలంతా ఐక్యంగా ఉండటానికి తెలుగు వీర మహిళ అనూష ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకమన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని, దీనికి నిదర్శనం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమేనని, ఇది మహిళా ప్రభుత్వమని అన్నారు. గత వైసీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హాయాంలో కేవలం ఒక పిల్లవాడికే అమ్మ ఒడి పడేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నారో అంతమందికి తల్లికి వందనం పేరు మీద ప్రతి తల్లి అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి రైతు కుటుంబానికి 20 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం పెట్టడం జరుగుతుందని, గతంలో వైసీపీ ప్రభుత్వ హాయాంలో మూసివేసిన అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వ హాయాంలో తెరిపించి ప్రతి పేదవాళ్ళకి రూ.5 కే భోజనం, టిఫిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు వీర మహిళలు, టీడీపీ మహిళా నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## అన్నదాత సుఖీభవ కార్యక్రమం

### హామీ ఇచ్చినదే గానీ - నిలబెట్టేది కూటమి ప్రభుత్వం!



కుప్పం నవంబర్ 19(ఎల్లోసింగం)

రాష్ట్ర ప్రభుత్వం: ?5,000

కేంద్ర ప్రభుత్వం: ?2,000

మొత్తం ?7,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ.కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు నిధులను అధికారికంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ యాడ్లో వర్చువల్ గా వీక్షించాము.రైతు బలపడితే రాష్ట్రం బలపడుతుంది.ఈ కార్యక్రమంలో కుప్పం మండలం మార్కెట్ ఛైర్మెన్ రాజు,ఏపీస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం,పీఎంకే యుడిఏ ఛైర్మెన్ సురేష్ బాబు,ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్,రెస్కో చైర్మన్ ప్రతాప్, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు,మాజి క్లిష్టర్ మహేంద్ర,రెస్కో డైరెక్టర్ మురళి,సర్పంచ్ సంతోష్,మార్కెట్ కమిటీ మెంబర్లు,కుప్పం మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ మరియు టీడీపీ ముఖ్య నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెరకు అలంకరణలో భవాని శంకరుడు

### -నక్కలపల్లి లో కార్తీక మాస 29వ రోజు ఉత్సవాలు -

### స్వామి, అమ్మవార్లకు శాంతి కల్యాణం



చిట్వేలి, నవంబర్ 19 ఎల్లో సింగం ప్రతినిధి అత్యంత పవిత్రమైన కార్తీక మాస శుభ సందర్భంగా నక్కలపల్లి గ్రామంలోని ప్రసిద్ధ భవాని శంకర స్వామి వారి దేవస్థానం లో ఇరువై తొమ్మిదవ బుధవారం (29వ రోజు) ప్రదోష కాల పూజలు వైభవంగా నిర్వహించారు. బుధ వారం సాయంత్రం ప్రదోషకాలమునందు మూల విరాట్ శ్రీ భవాని శంకర స్వామి వారికి చెరకు (షుగర్‌కేన్) గడలతో విశేష అలంకరణ చేశారు. ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకర్షించింది.అనంతరం, ఉత్సవ విగ్రహములకు అర్చకులు శాస్త్రోక్తంగా శాంతి కల్యాణ మహోత్సవమును నిర్వహించారు. కార్తీక మాస ప్రదోష పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులుఉత్సవ విగ్రహములకు అర్చకులు శాస్త్రోక్తంగా శాంతి కల్యాణ మహోత్సవమును నిర్వహించారు. కార్తీక మాస ప్రదోష పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు "ఓం నమశ్శివాయ" నామస్మరణ చేస్తూ స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# అన్నదాత సుఖీభవ 2025 - రెండో విడత నిధులు విడుదల

## జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు.. కూటమి ప్రభుత్వంతో నిజమైన భరోసా: మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ( ఎల్లో సింగం ప్రతినిధి )

గోస్పాడు.... రైతు జీవితానికి నమ్మకంగా నిలిచింది చంద్రబాబు తెచ్చిన' అన్నదాత సుఖీభవ' పథకం అని , కానీ జగన్ హయాంలో రైతు సంక్షేమం కేవలం ఓటు రాజకీయాలకే పరిమితమైందని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగమైన అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 ఆగస్టు 2 వ తేదిన తొలి విడుత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మరియు రెండో విడతగా ఈరోజు నవంబర్ 19వ తేదీన నిధులు విడుదల చేస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించిందని. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.20వేలు ఇస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు

ఈ సందర్భంగా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈరోజు 19వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధమైందని. ఇదే రోజు పీఎం కిసాన్ నిధులను కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుందని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా వైయస్సార్ జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం నుంచే ఈ పథకాన్ని ప్రారంభించి, రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారని. అభివృద్ధికి ప్రాంతీయ బేధం లేదని, రైతే దైవం అని చాటిచెప్పడానికి దీనిని ఎంచుకున్నారన్నారు.

**అన్నదాతకు డబుల్ ధమాకా రూ. 7 వేల సాయం**

అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' పథకాల రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్ల సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్ర వాటా రూ.5 వేలు చొప్పున మొత్తం 7 వేలు జమ అవుతుందన్నారు. రెండు విడతల్లో కలిపి పిఎం కిసాన్– అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.6309.44 కోట్ల రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిందన్నారు . రెండో విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.2342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.792.09 కోట్లు రైతులకు చెల్లిస్తుందన్నారు. పిఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతలో ఆగస్టు నెలలో రూ.3174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇది రైతు శ్రేయస్సు పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు

**నంద్యాల నియోజకవర్గ వారీగా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ లబ్ధిదారుల వివరాలు**

గోస్పాడు మండలం కింద 5647 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 2.82 కోట్ల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 0.99 కోట్ల రూపాయలు మొత్తం 3.81 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని.

నంద్యాల మండలంలో 7306 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 3.65 కోట్ల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 1.32 కోట్ల రూపాయలు మొత్తం 4.97 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని.

నంద్యాల నియోజకవర్గ మొత్తం 12,953 మంది అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు లబ్ధి పొందారన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 6.48 కోట్ల రూపాయలు , కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ కింద 2.31 కోట్ల రూపాయలు మొత్తం 8.78 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని.

**లోపాలపై ఉక్కుపాదం – వారసులకు న్యాయం**

గత ప్రభుత్వాల పాలనలో ఉన్న లోపాలను కూటమి ప్రభుత్వం సమూలంగా సరిచేస్తోందని. చనిపోయిన అర్హులైన రైతుల విషయంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి, పథకం వర్తించేలా చర్యలు తీసుకున్నామన్నారు. %చీూజూ% (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) లో ఇన్ యాక్టివ్గా ఉన్న ఖాతాలను కూడా వెంటనే యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు . అర్హత ఉన్న ఒక్క రైతు కూడా నష్టపోకూడదు అనేది కూటమి ప్రభుత్వ సంకల్పం అని మంత్రి ఫరూక్ తెలియజేశారు

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ స్వప్నిక, జిల్లెల్ల గ్రామ టిడిపి అధ్యక్షులు సదా శివారెడ్డి, నీటి సంఘం చంద్రశేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుబ్బారావు, చిన్న వెంకటేశ్వర్లు, భూపాల్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, ఓబుల్ రెడ్డి, వంటల గల భాస్కర్ రెడ్డి, హుస్సేన్, డీఈవో జనార్దన్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, అస్మద్దీన్ , బాలిశ్వర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, అగ్రికల్చర్ ఆఫీసర్లు మరియు అధికారులు పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు

# వంగర మండలాన్ని క్లీన్ అండ్ గ్రీన్ మండలంగా తీర్చిదిద్దాలి

## క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ.. జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన రావు వెల్లడి..

రాజాం వంగర.ఎల్లోసింగం

వంగర మండలాన్ని పరిశుభ్రంగా . పారిశుధ్యమైన మండలంగా తీర్చిదిద్దడానికి సర్పంచులు, ఉప సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని వంగర ఎంపీపీ ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ, జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావులు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ టీ రాజారావు అధ్యక్షతన మంగళవారం వంగర మండల పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ థీమ్. 5 పై సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావులు హాజరై మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పరిశుభ్రత ,పారిశుధ్యాన్ని మెరుగుపరిచే విధంగా కృషి చేయాలి అన్నారు. ప్రతి ఇంటిలోనూ తడి చెత్త పొడి చెత్త వేరుగా వేసి గ్రీన్ అంబాసిడర్స్ చెత్త సేకరణకు వచ్చేటప్పుడు చెత్త బండి లో వేయాలన్నారు. గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీధుల్లో కాలువల్లో చెత్త లేకుండా ఉండడంవల్ల ఆ గ్రామాల్లో ఆరోగ్యము పరిశుభ్రత ఉంటుందని దిశగా సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మరింతగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎంపీడీఓ తులా. రాజారావు మాట్లాడుతూ మండలంలోనీ 29 పంచాయతీల్లో ఏడు పంచాయితీల్లో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు ఉన్నాయని అలాగే మిగతా పంచాయతీల్లో కూడా సంపద కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలోనీ కాలువల్లో, విధుల్లో, రోడ్లపై పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలన్నారు. రోడ్ల పైన పశువులను గొర్రెలను కట్టడం వల్ల చెత్త పేరుకుపోయి కాలువల్లో వీధుల్లో అపరిశుభ్రంగా వాటి నివారించాలన్నారు. ప్రతివారు బహిర్భూమికి వెళ్ళకుండా ఇంటిలోనే మరుగుదొడ్లను అలవాటు




చేసుకోవాలన్నారు. ఈనెల 21న" గ్రీన్ అంబాసిడర్లకు" ఎం గ్రామంలో చెత్త నుండి సంపదను తయారు చేసే కేంద్రం మండల స్థాయి శిక్షణ నిర్వహిస్తామని రాజారావు తెలిపారు.ఈశిక్షణ కార్యక్రమానికి ట్రైన్ ఆఫ్ ట్రైన్ (టి ఓ టి) గా వ్యవహరించిన పరశబోతుల సన్యాసిరావు మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సేకరణ చేసి సంపదను సృష్టించే విధంగా సర్పంచులు కృషి చేయాలన్నారు పారిశుధ్య సమస్యలు లేకుండా ప్రజల అవగాహన కల్పించే విధంగా పంచాయతీ కార్యదర్శులు నిత్యము పర్యవేక్షించి గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవ కివాడ సర్పంచ్ ప్రతినిధి బెజ్జిపురం విజయ్, కోణంగిపాడు సర్పంచ్ తాతబాబు, శ్రీహరిపురం సర్పంచ్ ప్రతినిధి ఉత్తరావెల్లి. రామకృష్ణ, శివ్వాం సర్పంచ్ ప్రతినిధివెంకట అప్పలనాయుడు, మడ్డవలస సర్పంచ్ ప్రతినిధి బూ రాడ .వెంకటరమణ, వంగర సర్పంచ్ ప్రతినిధి పారినాయుడు, సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలు

రాజాం ఎల్లో సింగం

రాజాం కంచరవీధిలో సత్యసాయి మందిరంలో భగవాన్ మ్ శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కన్వీనర్ కొణసల . బసవరాజేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నగర సంకీర్తన, స్వామి వారి రథం తిరువీధి ఘనంగా జరిగాయి. అనంతరం మందిరంల అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శతజయంతి వేడుకల్లో భాగంగా మహిళా దినోత్సవం జరిపారు. 108 జ్యోతుల ప్రజ్వలన ఘనంగా జరిపారు. మహిళలు కు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత గుత్తి నర్సింహులు మాష్టర్ చే సత్యసాయి 5. వ్రతములు జరిగాయి. స్వామి వారి ప్రసాదం అందరికీ అందజేసారు.



కార్యక్రమంలో మహిళలు నాగమణి, జయలక్ష్మి, మంగ, ఉమ, సత్యవతి, అరుణ, అనసూయ, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## అన్నదాత సుఖీభవ నిధుల కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు



రాజాం ఎల్లో సింగం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ అన్నారు. బుధవారం రాజాం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత నిధులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగం, నీటిపారుదల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని వ్యవసాయ రంగం, నీటిపారుదల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. రైతులకు యూరియా పంపిణీలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చక్కగా జరగడం వల్ల రాజాం నియోజక వర్గంలో 20 వేల ఎకరాల లో వరి సాగు పెరిగిందని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల కోసం ఏమి చేయ లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు.గత ప్రభుత్వాలు రైతుల కోసం ఏమి చేయ లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ఈ పంట నమోదు చేసుకొని ఈ కేవైసీ పూర్తయిన రైతులు పండించిన పంటను కొనుగోలు చేయబడుతుందని తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వం కనీస మద్దతు ధరగా సాధారణ రకం 2369 రూపాయలు ప్రకటించగా గ్రేడ్ రకం కు 2,389 రూపాయలుగా ప్రకటించిందని గత ఏడాదితో పోల్చుకుంటే 69 రూపాయలు అదనంగా మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. రాజాం నియోజక వర్గంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ స్కీం రెండో విడతగా 25.71 కోట్లు విడుదలైందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోళ్ల అప్పలనాయుడు, గురవాన నారాయణ రావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, బొద్దూరు సొసైటీ అధ్యక్షులు చెలికాని మహేష్, నంది సూర్య ప్రకాష్, లచ్చుబుక్త కృష్ణమూర్తి, జనసేన నాయకులు వ్యవసాయ శాఖ ఏడీ కె. చంద్రరావు, రాజాం తహశిల్దార్ రాజశేఖర్, రాజాంమున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, వ్యవసాయ శాఖ ఏవో రఘునాథ్, కెల్ల వెంకటరమణ, త్రినాధరావు . కన్నం నాయుడు, బీజేపీ మధుసూదన రావు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముత్యపు పందిరి వాహనం ముందు ఆకట్టుకున్న కళా బృందాలు

**తిరుపతి, ఎల్లో సింగం ప్రతినిధి:**
శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ముత్యపు పందిరి వాహనం ముందు పలు కళాబృందాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ మ్యూజిక్ కళాశాల ఆధ్వర్యంలో కళాకృతులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
పొన్నూరుకు చెందిన అయోధ్య కళామండలి ఆధ్వర్యంలో కోలాటం, ఒడిశా రాష్ట్రం నుండి క్లాసికల్ డాన్స్, ఎస్వీ మ్యూజిక్ కాలేజీ ఆధ్వర్యంలో కూచిపూడి, విజయవాడ కళాకారుల కోలాటం, తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా నుండి సహస్ర క్రియేషన్స్ ఆధ్వర్యంలో గోషడి ఫోక్ డ్యాన్స్, గోషడి ఫోక్ డ్యాన్స్ లో ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత గౌరవి రెడ్డి పాల్గొనడం విశేషం. కర్నాటక నుండి అన్నమయ్య కీర్తనల నృత్యం ఆధ్వర్యంలో అన్నమయ్య కీర్తనలతో భరత నాట్యం, తిరుపతి ఎస్వీ ఇంజనీరింగ్






కళాశాల నుండి కోలాటం, మహారాష్ట్ర నుండి పాండురంగ నృత్యం, హైదరాబాద్ కు చెందిన విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ నుండి గోండు నృత్యం, విశాఖ నుండి శ్రీ మన్నారాయణ ఆర్ట్స్ అకాడమీ నుండి గొండు నృత్యం, కేరళ నుండి నవమిత్ర సంస్థ నుండి కేరళ డ్రమ్స్, బెంగుళూరు నుండి శ్రీ స్వప్న నృత్యాలయ సంస్థ కళాకారులు మణిపూర్ సాంప్రదాయ నృత్యం, తిరుపతి నుండి వైభవ వేంకటేశ్వర సంస్థ ఆధ్వర్యంలో కోలాటం, కర్నూల్ నుండి లాస్య కూచిపూడి కళాబృందం నుండి కూచిపూడి, ధర్మవరంకు చెందిన మానస నృత్య కళాబృందం కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

# రైతు గెలవాలి..వ్యవసాయం నిలవాలి

## అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
రైతన్న గెలిస్తేనే వ్యవసాయం నిలుస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బుధవారం పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ సాంకేతికత ఎంత పెరిగిన రైతు లేకపోతే పట్టెడన్నం తినలేమని, రైతు లేకపోతే దేశమే లేదని, అటువంటి రైతులను గుర్తించే ప్రభుత్వం ఏదయితే ఉందో అదే కూటమి ప్రభుత్వం అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటి విడతగా రైతులకు 7000, రెండో విడతగా ఇప్పుడు మరో 7 వేల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని, మిగతా 6000 వచ్చే జనవరి నెలలో ఖాతాల్లో వేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రవాణా చార్జీలతో కలిపి కొనుగోలు చేస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలా కాకుండా మన కూటమి ప్రభుత్వం రైతు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలోని 25,807 మంది రైతులకు 17 కోట్ల 20లక్షల రూపాయలు రెండో విడత అన్నదాత సుఖీభవ పథకం కింద జమ చేయడం జరిగిందని అన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ సుఖీభవ పథకం కింద జమ చేయడం జరిగిందని అన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని, జనవరిలో ఇవ్వబోయే 6000 కౌలు రైతులకు కూడా అందించడం జరుగుతుందని అన్నారు. గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు సంబంధించిన సొంత ఆస్తుల పట్టాదార్ పాస్ పుస్తకాల మీద, ఇతర ప్రభుత్వ ఆస్తుల సముదాయాలు వద్ద ఆయన ఫోటోలు పెట్టుకున్నారని, ఆఖరికి అంగన్వాడి కేంద్రాల్లో పంచిపెట్టే పాల ప్యాకెట్లు, చెక్కిలు ఇతర పౌష్టికాహారం ప్యాకెట్ల మీద ఆయన ఫోటోలు ఉండడం దౌర్భాగ్యం అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేర్లను తొలగించి జగన్ పేరు పెట్టుకుని నేమ్ చేంజర్ గా మారారని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో జగన్ కు ప్రజలు, రైతులు బుద్ధి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, కొప్పల వెలమ సంక్షేమ బోర్డు డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు, ఏఎంసీ చైర్మన్ గొట్టాపు గౌరి, ఏఎంసీ వైస్ చైర్మన్ రౌతు వేణుగోపాల నాయుడు, టిడిపి నాయకులు పెంకి వేణుగోపాల్ రావు, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేష్, పలువురు కూటమి నాయకులు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు...



# విధ్వంసం నుండి వికాసం వైపు రైతన్నకు భరోసా దక్కింది - తంగిరాల సౌమ్య

## నందిగామలో 30 వేల రైతు కుటుంబాల ఖాతాల్లో రూ. 20.42 కోట్లు జమ

**నందిగామ, ఎల్లో సింగం రిపోర్టార్**
ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం కేవలం వంద రోజుల్లోనే 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి, 'సూపర్ హిట్' సాధించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు ఉద్ఘాటించారు.నందిగామ పట్టణం, బాబు జగజీవన్ రామ్ భవనంలో ఘనంగా జరిగిన 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అన్నదాత సుఖీభవ: వాగ్దానం కాదు, వాస్తవం!
సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతు లేనిదే రాష్ట్రం లేదు అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

నిధుల విడుదల వివరాలు: ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ. 3,135 కోట్లు జమ చేయబడ్డాయి.

నందిగామ ఘన విజయం: నందిగామ నియోజకవర్గంలో నేరుగా 30,216 రైతు కుటుంబాలకు ఏకంగా రూ. 20.42 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసి, ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది.

మొదటి విడత: గత ఆగస్టు 2న మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా రూ. 3,174 కోట్లు జమ చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు.

సంక్షోభాల నుంచి సంక్షేమం వైపు
"ప్రస్తుతం ఉన్న ఆర్థిక సంక్షోభాల మధ్య కూడా కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణాలు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆటో సోదరులకు ఆర్థిక సహాయం వంటి అన్ని హామీలను నెరవేర్చింది," అని సౌమ్య గారు పేర్కొన్నారు.
గత పాలనలో రైతులు పూర్తిగా మోసపోయారని, వారి కష్టాలను ప్రభుత్వం నేరుగా గమనిస్తోందని ఆమె తెలిపారు.

క్షేత్ర స్థాయి పర్యవేక్షణ: ఇటీవల అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను తాను పరిశీలించానని, రైతుల ప్రతి సమస్యకు త్వరితగతిన ప్రభుత్వ సానుకూల స్పందన వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
రైతుల సంక్షోభాలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

కార్యక్రమ ఉద్దేశం: కేవలం సహాయం కాదు, ఆత్మవిశ్వాసం



ఈ కార్యక్రమం కేవలం ఆర్థిక సహాయం అందించడానికే కాకుండా, వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికత (%యాస్త్రతీఋవఎష్ట్ర%), ప్రకృతి సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులు లాభాల బాట పట్టేలా అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక రైతులలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, తమకు అండగా ప్రభుత్వం ఉందనే భరోసా కలిగిందని అభిప్రాయపడ్డారు.
కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు,కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, తెదేపా మండల/పట్టణ పార్టీ అధ్యక్షులు, ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నేతలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వినికిడి పరీక్షలు

## వినికిడి సమస్యలున్న వారికి ఉచిత యంత్రాల పంపిణీ

కుప్పం ఏల్లో సింగం

కుప్పం నియోజకవర్గాన్ని వినికిడి సమస్యల నుండి పూర్తిగా విముక్తి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, దీన దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నాడు నిర్వహించారు. ఆసుపత్రి కమిటీ ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి త్రిలోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, పిఎంకె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వినికిడి లోపం ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్య నిపుణులు ఆధునిక పరికరాలతో చెవి సంబంధిత పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. వినికిడి లోపం నిర్ధారణ అయినవారికి అవసరం అనుసరించి ఉచిత వినికిడి యంత్రాలను అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. గ్రామాలు, మాండలాల నుండి వచ్చిన వృద్ధులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పరీక్షలు చేయించుకున్నట్టు తెలిపారు. కుప్పం ప్రజల ఆరోగ్యం మా మొదటి కర్తవ్యం అనే భావనతో ఈ




కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వినికిడి లోపం ఉన్న వారెవరూ వెనుకబడిపోకుండా అందరికీ వైద్య సేవలు అందే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పర్యవేక్షణలో కార్యక్రమం సజావుగా కొనసాగుతోంది. కుప్పం పరిధిలో వినికిడి సమస్యలు పూర్తిగా తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కడ అడ్వైసర్ ఈ కమిటీ మెంబర్ రాజ్ కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ తదితరులతోపాటు ఆసుపత్రి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాయల చెరువు బాధితులకు స్టవ్‌లు పంపిణీ కార్యక్రమంలో

## ముఖ్య అతిథిగా హాజరైన నరసింహ యాదవ్

సత్యవేడు (ఎల్లో సింగం)

రాయల చెరువు బాధితులకు500 గ్యాస్ స్టవ్‌లు పంపిణీ చేసిన సత్యవేడు టిడిపి కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు మరియు రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి నరసింహ యాదవ్‌రాయల చెరువు కట్ట తెగిపోవడంతో కలత్తూరు, పరిసర గ్రామాల్లో నిరాశ్రయులైన కుటుంబాలకు సహాయంగా 500 గ్యాస్ స్టవ్‌లను "లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్" బుధవారం పంపిణీ చేసింది. సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సాయం మేరకే ఈ పంపిణీ జరిగినట్లు"ట్రస్ట్ ఫౌండర్స్ సాయిరాం, త్రిపుర "తెలిపారు. అకస్మాత్తుగా చెరువు కట్ట తెగిపోవడంతో నాలుగు గ్రామాలు నీటమునిగాయి. ఘటన జరిగిన రోజే శంకర్ రెడ్డి అక్కడికి చేరుకుని 500 మందికి పైగా భోజనం, త్రాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.గ్రామాల్లో ఇంకా నిత్యావసర సామగ్రి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, శంకర్ రెడ్డి విజ్ఞప్తిపై ట్రస్ట్ ముందుకు వచ్చి 500 గ్యాస్ స్టవ్‌లను బాధిత కుటుంబాలకు అందజేసింది. కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ



సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి పక్కన నిలబడటం మన బాధ్యత. ముందుకు వచ్చిన లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి

**-ప్రజా సంక్షేమం.. రాష్ట్ర అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**-ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కి ధన్యవాదాలు తెలిపిన హొళగుంద మండల కూటమి నాయకులు**



ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 19

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని హొళగుంద మండల కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముమ్మరంగా జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పంపాపతి,సీనియర్ నాయకులు దుర్గయ్య,అబ్దుల్ సుబాన్,ముద్దన గౌడ్,దుర్గయ్య,జనసేన మండల కన్వీనర్ అశోక్,కో కన్వీనర్ వరాల వీరేష్,బిజెపి నాయకులు మహేష్,టీడీపీ టౌన్ అధ్యక్షులు అయ్యప్ప, సిబిఎన్ ఆర్మీ మోయిన్,ఆలూరు వలి, శాలి.అమాన్,అబ్దుల్ రహిమాన్, తిక్కస్వామి,తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి గ్రామ గ్రామాన బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణాలతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకెళు _ందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని హొళగుంద మండల పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టడం జరుగుతోందని తెలిపారు.వైసిపి గత ఐదు ఏళ్ల పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని,ముఖ్యంగా మారుమూల మండలమైన హొళగుంద మండలంలో ఒక్క అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ హయాంలో మండల పరిధిలో చిన్నహ్యాట రోడ్డు, హొన్నూర్ క్యాంప్ రోడ్డు,గ్రామాల్లో సి కూటమి ప్రభుత్వ హయాంలో మండల పరిధిలో చిన్నహ్యాట రోడ్డు, హొన్నూర్ క్యాంప్ రోడ్డు,గ్రామాల్లో సి సి రోడ్డు నిర్మాణాలతో మండలం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని హర్షం వ్యక్తం చేశారు. మండలంలో తీవ్ర సమస్యగా మారిన ధనాపురం రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజాసంక్షేమాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం అమలుపరుస్తున్నామని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఎన్నికల్లో హామీలను అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హొళగుంద మండల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్,ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు ప్రజలు,కూటమి నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేద వృద్ధురాలు దహన సంస్కారాల నిమిత్తం

## రూ. 5000/- నగదు అందించిన డాక్టర్ మనోజ్

ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి



పేద వృద్ధురాలు దహన సంస్కారాల నిమిత్తం రూ. 5000/- నగదు అందించిన డాక్టర్ మనోజ్‌ముదినేపల్లి మండలంలోని పేరూరు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వీర్ల అంకమ్మ(80) వృద్ధాప్య సమస్యల వల్ల ఈరోజు తెల్లవారుజామున మరణించిన వార్త తెలిసి,నిరుపేదరాలైన అంకమ్మ మరణ వార్త విన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా 5,000/- వేల రూపాయలు నగదును.. మరణించిన అంకమ్మ సన్నిహితులకు దహన సంస్కారాల నిమిత్తం అందించారు మృతురాలి సన్నిహితులు అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లకు కృతజ్ఞతలు తెలియ చేశారు

# అన్నదాత సుఖీభవ 2 పై రైతన్నలకు అవగాహన



ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 19

హొళగుంద లోని స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2వ విడత కార్యాక్రమం మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అధ్వర్యంలో జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూహొళగుంద మండలానికి సంబంధించి మొత్తం 8280 మంది రైతులకు గాను 5 కోట్ల యాభై నాలుగు లక్షల రూపాయలు ఈ పథకం క్రింది జమ చేయడం జరిగిందన్నారు (పిఎం కిసాన్ %=o%. 2000/- ం అన్నదాత సుఖీభవ %=o. 5000 = =o%. 7000/- రైతులు ఖాతాలో జమావతాయని వారు తెలిపారు ఈ కార్యాక్రమంలో రైతులు ఏక పంట స్థానంలో మిశ్రమ పంట అంతర పంటదీని వల్ల ఒక పంటలో నష్టం వస్తే మరొక పంట ద్వారా లబ్ధి పొందవచ్చని వారు తెలిపారుఒక నూనె గింజల ఏంట = పత్తి లేదా వేరుశనగ ఒక చిరుధాన్యాలు = జొన్న కొర్ర సజ్జ ఒక పప్పు దినుసులు = కంది


ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధుల మరియు రైతులు ఏ ఈ ఓ విరుపాక్షి, రైతు సేవ కేంద్రం సిబ్బంది, శివకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మడ్డువలసలో అయ్యప్పల అంబలం పూజ

రాజాం వంగర (ఎల్లో సింగం)



మడ్డువలస గ్రామంలో అయ్యప్ప స్వామి వరద నరేష్ స్వామి అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప భక్తులు అయ్యప్ప గోపురం అరటి దవ్వలతో. గోపురం తయారుచేసి. గోపురానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి స్వామి వారి పీఠాన్ని 18 మెట్లుతో అలంకరించి. అయ్యప్ప స్వామి పటాలను గుడిలో ప్రతిష్టించి పటాలకు.పూలమాలతో అలంకరించారు. ఈ అంబలం పూజ కు. పరిసర గ్రామలైన.సరసనపల్లి. జోడు బందల. సంగాం.మగ్గురు. జగన్నాథవలస. మడ్డువలస తదితర గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి కటోరమైన దీక్షతో పూజలు చేస్తూ స్వామి వారికి పువ్వులు పత్రికలతొ స్వామివారికి పూజలు చేస్తూ అయ్యప్ప స్వామి వారికి పంచా అమృతలతో అభిషేకాలు చేశారు అనంతరం భజనలు ఆలపించారు. అనంతరం అయ్యప్ప స్వాములుఅల్పాహారాన్ని స్వీకరించారు.



# దేశ సమైక్యత పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

## రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
ఉక్కు మనిషి, దేశ సమైక్యత పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ కొనియాడారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ పార్వతీపురం నిర్వహించిన సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్ర బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పి ఎస్వి.మాధవ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వేలాదిగా తరలివచ్చిన యువత, పోలీసులు, అధికారులు, పౌరులు, విద్యార్థులు ఇందులో భాగస్వామ్యమై దేశ సమైక్యతను చాటే నినాదాలు చేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఆర్.సి.ఎం స్కూల్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగింది.
అనంతరం ఏర్పాటుచేసిన సభలో రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ భారతదేశ ఐక్యతను మాజీ హోమ్ మినిస్టర్, స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రపంచానికి చాటి చెప్పారని, ఆయన కృషి వలనే ఈరోజు మనకు ఈ అఖండ భారత్ సాధ్యమైందని అన్నారు. పట్టు పట్టరాదు.. పట్టి విడువరాదు అనే సూత్రంతో ఆయన ఎన్ని అడ్డంకులు వచ్చినా అఖండ భారతదేశాన్ని సుసాధ్యం చేశారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితో కుల మత, భాషా బేధం లేకుండా అందరూ కలిసి మెలిసి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థి విద్యార్థుల నృత్య కళా ప్రదర్శనలను ఇతర అతిథులతో కలిసి ఎంపీ తిలకించారు. పార్వతీపురం శాసనసభ్యులు బోనెల్ విజయచంద్ర మాట్లాడుతూ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత హైదరాబాద్, ట్రావెల్ కోడ్, జమ్మూ కాశ్మీర్, జునాగడ్ తదితర సంస్థాధిపతులు దేశంలో కలవకుండా స్వతంత్రంగా ఉండేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రయత్నించారని అన్నారు. ఐక్యత అంటే ముందుగా గుర్తుకొచ్చేది సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. దేశమే ముందు ఆ తర్వాత ఏదైనా అనుకున్న గొప్ప వ్యక్తిని, ఈరోజు మనం ఆయన్ని స్మరించుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశం కోసం అహర్నిశలు పోరాడిన వారిలో పటేల్ ఒకరిని, మహానుభావులను ఎప్పుడూ మనం స్మరించుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలని, దేశం కోసం పోరాడాలని అన్నారు. హెూమ్ మినిస్టర్ గా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖండ భారతదేశాన్ని నిర్మించారని అన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తించి ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచంలోనే అతిపెద్ద విగ్రహాన్ని నెలకొల్పారని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను దేశ సమైక్యతా పితామహుడిగా అభివర్ణించారు. పటేల్ జీ ఆశయాలకు అనుగుణంగా, యువత జాతి, మత, ప్రాంతాలకు అతీతంగా దేశం కోసం ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్దేశించేది యువతేనని, అటువంటి యువత మత్తు జోలికి పోకూడదని అన్నారు. మాదకద్రవ్యాలు వ్యతిరేక ప్రతిజ్ఞను, అలాగే జాతి మత భేదాలు లేకుండా అందరూ ఐక్యతగా ఉండాలని ఐక్యత ప్రతిజ్ఞను కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులతో చేయించారు.

# చంద్రగిరిలో అభివృద్ధి పరుగులు

**- ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకత్వంలో పురోగతి**

**-కైలాస ధామం అభివృద్ధికి తిరుపతి క్రాకర్స్ అసోసియేషన్ రూ.1 లక్ష విరాళం**

**-ఎమ్మెల్యే దాతృత్వానికి కమిటీ సభ్యుల ప్రత్యేక ధన్యవాదాలు**



చంద్రగిరి, నవంబర్ 19:ఎల్లో సింగం
చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ప్రాంతం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని నాయకులు మరియు ప్రజలు ప్రశంసిస్తున్నారు. చంద్రగిరి పట్టణంలో నిర్మాణంలో ఉన్న కైలాస ధామం అభివృద్ధి పనులకు దాతలు వరుసగా ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో తిరుపతి క్రాకర్స్ అసోసియేషన్ తరపున రూ.1,00,000 విరాళం ప్రకటించడం విశేషంగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ విరాళ చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నానికి అందజేశారు. ఈ సందర్భంగా కైలాస ధామం కమిటీ సభ్యులు మరియు ఎమ్మెల్యే కలిసి క్రాకర్స్ అసోసియేషన్‌కు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ .. చంద్రగిరి అభివృద్ధి కోసం ప్రజలు, సంస్థలు కలిసి ముందుకు రావడం ఎంతో సంతోషకరం. కైలాస ధామం నిర్మాణం పూర్తయితే ఇది ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా ఎదుగుతుంది" అని అన్నారు.

# ఒక అరుదైన దృశ్యం







ఈ రూపం చూస్తే రాష్ట్రంలో గుర్తు పట్టలేని వారు అరుదు..ఏవరంటారా మూడుమార్లు ఎమ్మెల్యే... ఒక్కసారి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రివర్యులు వారే సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే డా: పరసా రత్నం గారు. కొందరు వార్డు మెంబర్ అయితే చాలు జనం మాట మరచి భలే పోజులు కొడుతూ తిరిగే నేటి నాయకులు ఉండగా... జనమే తన కుటుంబ సభ్యులు గా వారి అభివృద్దే ఊపిరి గా నేటికి జీవిస్తున్న ఈ మహా మనిషీ.. అంబెద్కర్ పూలే ఆశయాలు "మది" నంతా నింపుకొని వారి అడుగుజాడల్లో పయనిస్తూ నిరంతరం శ్రమిస్తూ...19.11.25 రాత్రి 9 గంటల సమయంలో సాధారణ ప్రయాణికుడిలా విజయవాడ రైల్వే స్టేషన్లో నరసాపురం ఎక్స్ ప్రెస్ రైలులో ప్రయాణించుటకు వేచి ఉండగా నా సెల్ ఫోన్ కెమెరా కు చిక్కిన దృశ్యం

# ఊరూరా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పండగ

**-రైతుల ఖాతాల్లో రెండో విడత నిధులు జమ**

**- ఎన్‌టీఆర్ జిల్లాలో రూ. 79.72 కోట్ల మేర లబ్ధి**

**- అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే లక్ష్యంగా పథకం అమలు**

**-కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం**



విజయవాడ,ఎల్లో సింగం
అన్నదాతల కుటుంబాల్లో ఆనందమే లక్ష్యంగా ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తోందని.. రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు.బుధవారం జగ్గయ్యపేట మండలం, బండిపాలెంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం 2025-26కు సంబంధించి రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద మొదటి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ. 7వేలు జమకాగా, ఇప్పుడు రెండోవిడతలో మరో రూ. 7 వేలు చొప్పున మొత్తం 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ. 79.72 కోట్లు జమచేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన కలెక్టర్ లక్ష్మీశ ప్రజాప్రతినిధులతో కలిసి మెగా చెక్‌ను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రాథమిక రంగాల్లో ప్రగతి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు కీలకమని%ొ% వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా మెరుగైన ఆదాయాలు రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఉద్యాన పంటలకు కూడా ప్రాధాన్యమివ్వాలని.. ఈ పంటల వల్ల అధిక ఆదాయాలు పొందొచ్చన్నారు. తలసరి ఆదాయం, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ), జీవీఏల్లో వృద్ధి లక్ష్యంగా వినూత్న ఆలోచనలతో సాగు కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరముందన్నారు. డ్రోన్లను, జీవ ఎరువులను ఉపయోగించుకోవడం, ప్రకృతి సాగును అనుసరించడం, పశు పోషణ తదితరాల ద్వారా లభించే ఆర్థిక చేయూతతో రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. సాంకేతికతను కూడా పంటల సాగుకు అందిపుచ్చుకోవాలని సూచించారు.



మదనపల్లి (ఎల్లో సింగం)
బుధువారం అస్వస్థతకు గురై మదనపల్లి సంజీవని హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు పరామర్శించిన రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ చినబాబు, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు తంబళ్లపల్లె మరియు మదనపల్లి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు నాయకులు.